# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

ఆంధ్ర ప్రదేశ్ సంచిక :02 సంపుటి :180 ఎడిటర్ : వి. శ్రీనివాసరావు పేజీలు :8 శుక్రవారం సెప్టెంబర్ 19 2025


# జీఎస్టీ 2.0...

## ప్రజలకు ఇది పండుగ

# బోనస్

-జీఎస్టీ 2.0 సంస్కరణలపై దేశంలోనే తొలి తీర్మానం చేసిన ఏపీ శాసనసభ

-సంస్కరణలు దేశానికి గేమ్ ఛేంజర్ అని అభివర్ణించిన సీఎం చంద్రబాబు

-ప్రజలకు ముందుగానే వచ్చిన దసరా, దీపావళి బోనస్ అని వ్యాఖ్య

-99 శాతం వస్తువులు 5 శాతం పన్ను శ్లాబులోకి వస్తాయని వెల్లడి

-నిర్మాణ రంగం, వ్యవసాయం, ఆరోగ్య బీమా రంగాలకు భారీ ఊరట

-సంస్కరణల ప్రయోజనాలపై రాష్ట్రవ్యాప్తంగా ప్రచారానికి ప్రభుత్వం యోచన



వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) విధానంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన నూతన సంస్కరణలను స్వాగతిస్తూ ఆంధ్రప్రదేశ్ శాసనసభ గురువారం కీలక తీర్మానం చేసింది. 'జీఎస్టీ 2.0' సంస్కరణలకు మద్దతుగా తీర్మానం చేసిన తొలి రాష్ట్రంగా ఏపీ నిలిచింది. ఈ తీర్మానంపై ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, ఈ సంస్కరణలు దేశ ఆర్థిక వ్యవస్థలో ఒక 'గేమ్ ఛేంజర్'గా నిలుస్తాయని అభివర్ణించారు. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం ప్రజలకు దసరా, దీపావళి పండుగలను ముందుగానే తీసుకువచ్చిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... గతంలో దేశంలో పన్నుల వ్యవస్థ అత్యంత సంక్లిష్టంగా ఉండేదని గుర్తుచేశారు.

# మండలిలో ప్రభుత్వాన్ని నిలదీయాలి

## ప్రజా సమస్యలపై గళం విప్పాలని సూచన



శాసనమండలిలో పార్టీకి ఉన్న సంఖ్యాబలాన్ని ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసేందుకు వినియోగించుకోవాలని వైసీపీ అధినేత జగన్ పార్టీ ఎమ్మెల్సీలకు పిలుపునిచ్చారు. మండలిని వేదికగా చేసుకొని ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని సూచించారు. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఎమ్మెల్సీలతో జగన్ అధ్యక్షతన లెజిస్లేచర్ పార్టీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మండలిలో అనుసరించాల్సిన వ్యూహాలపై ఎమ్మెల్సీలకు జగన్ మార్గనిర్దేశం చేశారు.ప్రస్తుతం అసెంబ్లీలో బీజేపీ, జనసేన, టీడీపీ అధికార పక్షంలో ఉండగా, ప్రతిపక్షంలో ఉన్న ఏకైక పార్టీ వైసీపీ మాత్రమేనని జగన్ పేర్కొన్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబుకు ప్రతిపక్ష హోదా కూడా దక్కకుండా చేయాలని చాలామంది సలహాలిచ్చినా, కొందరు టీడీపీ సభ్యులను పార్టీలోకి లాక్కోవాలని చెప్పినా తాము అలా చేయలేదని జగన్ స్పష్టం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయం వంటి కీలక రంగాలను పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ కూడా దారుణంగా ఉందని అభిప్రాయపడ్డారు. శాసనమండలిలో వైసీపీకి బలం ఉందని... ఆ బలాన్ని ఉపయోగించుకొని ప్రజా సమస్యలపై గట్టిగా గళం విప్పాలని ఎమ్మెల్సీలకు ఆయన దిశానిర్దేశం చేశారు

# ప్రతిపక్షహోదా కాదు..

# సభకు వచ్చి మాట్లాడు

## సభకు రాకుండా హోదా కావాలనడం సిగ్గుచేటు

## ఇలాంటి వారి గూబ పగులగొట్టాలన్న అచ్చన్న

అమరావతి,సెప్టెంబర్18( మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి అచ్చెన్నాయుడు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. జగన్ ప్రతిపక్ష హోదా అడగడం పట్ల మండిపడ్డారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ... ప్రతిపక్ష హోదా అడుగుతున్న జగన్ చెంప పగలగొట్టాలంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. 11 సీట్లు- వచ్చిన పార్టీ నేతలు ప్రతిపక్ష హోదా అడుగుతుంటే గూబ పగలగొట్టాలి అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓడిపోయిన నాయకుడు అసెంబ్లీలోకి వచ్చి కూర్చుంటే ఎంత తప్పో ... జగన్ ప్రతిపక్ష హోదా అడగటం కూడా అంతే తప్పు అని అన్నారు. వైసీపీ ఎమ్మెల్యేల అనర్హత వేటుపై అసెంబ్లీలో చర్చించి స్పీకర్ నిర్ణయం తీసుకుంటారని.. అది స్పీకర్ పరిధిలోని అంశమని వెల్లడించారు.



# నేపాల్ ప్రధాని సుశీలా కార్కీకు మోడీ ఫోన్



# వైకాపా హయాంలో భారీ లిక్కర్ స్కామ్

- సిట్ విచారణ జరుగుతోంది
-త్వరలోనే వాస్తవాలు ప్రజల ముందుకు
-పారదర్శకంగా లిక్కర్ పాలసీ అమలు
-మండలిలో మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడి



# దసరా ప్రయాణికులకు శుభవార్త

-7,754 స్పెషల్ బస్సులను నడపనున్న ఆర్టీసి



# లిక్కర్ స్కామ్ కేసులో సిట్ కస్టడీకి మిథున్ రెడ్డి

## రెండ్రోజులు కస్టడీకి అనుమతించిన ఎసిబి కోర్టు



విజయవాడ,సెప్టెంబర్18

ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టిస్తోన్న ఏపీ లిక్కర్ స్కాం కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది.. ఈ కేసులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఎంపీ మిథున్ రెడ్డిని పోలీస్ కస్టడీకి ఇస్తూ విజయవాడలోని ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది.. లిక్కర్ కేసులో ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని 5 రోజులు కస్టడీకి ఇవ్వాలని కోరుతూ ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది సిట్.. అయితే, సిట్ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ఏసీబీ కోర్టు.. మిథున్‌రెడ్డిని రెండు రోజుల పాటు- కస్టడీకి ఇస్తూ ఆదేశాలు జారీ చేసింది.. మిథున్ రెడ్డిని రెండు రోజుల పాటు అంటే ఈ నెల 19, 20 తేదీల్లో రెండు రోజులు కస్టడీకి ఇస్తూ ఆదేశాలు ఇచ్చింది.. ప్రస్తుతం రాజమండ్రి జైల్లో ఉన్న మిథున్ రెడ్డిని ఏసీబీ కోర్టు ఆదేశాల మేరకు సెప్టెంబర్ 19న ఉదయం 8 గంటలకు కస్టడీలోకి తీసుకోనున్నారు.రెండు రోజుల పాటు- ఉదయం 8 నుంచి సాయంత్రం 6 గంటల వరకు కస్టడీకి ఇస్తూ ఆదేశాలు ఇచ్చింది ఏసీబీ కోర్టు.. గతంలో ఎంపీ మిథున్‌రెడ్డిని ప్రశ్నించిన తర్వాతే సిట్ అరెస్ట్ చేసింది.. ప్రస్తుతం ఆయన రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉండగా..రెండు రోజుల పాటు- మిథున్‌రెడ్డి నుంచి లిక్కర్ స్కాం కేసులో మరిన్ని వివరాలు రాబట్టేందుకు సిద్ధమైంది సిట్ టీ-మ్.. కాగా, ఏపీలో సంచలనం సృష్టించిన లిక్కర్ స్కాం కేసులో ఏ-4గా ఉన్నారు ఎంపీ మిథున్ రెడ్డి.. భారత ఉప రాష్ట్రపతి ఎన్నికల సందర్భంగా ఓటు- హక్కు వినియోగించుకోవాలంటూ గతంలో మిథున్ రెడ్డి కోర్టును ఆశ్రయించగా.. షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది కోర్టు.. ఇక, ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు- వేసిన అనంతరం సెప్టెంబర్ 11వ తేదీ సాయంత్రం 5గంటల లోపు రాజమండ్రి సెంట్రల్ జైలులో లొంగిపోవాలంటూ కోర్టు షరతులు విధించగా.. ఆ మేరకు ఆయన కోర్టులో లొంగిపోయిన విషయం విదితమే..

# జీఎస్టీ 2.0... ప్రజలకు ఇది పండుగ బోనస్:

సీఎస్టీ, వ్యాట్ వంటి 17 రకాల పన్నులు, 13 రకాల సెస్సులు, సర్ ఛార్జీలతో ప్రజలు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడేవారని అన్నారు. 'ఒక దేశం – ఒకే పన్ను' అనే నినాదంతో ప్రధాని మోదీ తెచ్చిన జీఎస్టీ, ఇప్పుడు రెండు శ్లాబులతో మరింత సరళతరంగా మారిందని ప్రశంసించారు. ప్రభుత్వానికి ఆదాయం పెరిగితేనే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు చేయగలమని, సంపద సృష్టించని వారికి సంక్షేమం చేసే అధికారం లేదని స్పష్టం చేశారు.నూతన సంస్కరణల వల్ల కలిగే ప్రయోజనాలను ముఖ్యమంత్రి సభకు వివరంగా తెలిపారు. దాదాపు 99 శాతం వస్తువులు 5 శాతం పన్ను పరిధిలోకి రావడం వల్ల పేద, మధ్యతరగతి వర్గాలపై భారం గణనీయంగా తగ్గుతుందని అన్నారు. సబ్బులు, టూత్‌పేస్టులు, షాంపూలు, నెయ్యి వంటి నిత్యావసరాలు చౌకగా లభిస్తాయని చెప్పారు. అదేవిధంగా ఏసీలు, ఫ్రిజ్‌ల వంటి ఎలక్ట్రానిక్ వస్తువుల ధరలు కూడా తగ్గుముఖం పడతాయని తెలిపారు. నిర్మాణ రంగంలో కీలకమైన సిమెంట్, స్టీల్ వంటి వస్తువులు 5 శాతం శ్లాబులోకి రావడం వల్ల ఇళ్ల నిర్మాణం పుంజుకుంటుందని, సామాన్యుడి సొంతింటి కల నెరవేరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారుజీవిత, ఆరోగ్య బీమా పాలసీలపై జీఎస్టీని సున్నా శాతానికి తగ్గించడం చారిత్రాత్మకమని చంద్రబాబు అన్నారు. దీనివల్ల రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా ఏపీకి ఏటా రూ.750 కోట్ల వరకు ఆదా అవుతుందని వివరించారు. వ్యవసాయ రంగంలో ఉపయోగించే అగ్రిటెక్ యంత్రాలపై పన్ను తగ్గించడం రైతులకు ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు. ఈ సంస్కరణల ఫలితంగా దేశంలో పన్ను చెల్లింపుదారుల సంఖ్య 1.51 కోట్లకు, జీఎస్టీ వసూళ్లు రూ.22 లక్షల కోట్లకు పెరిగాయని గుర్తుచేశారు. ఈ ప్రయోజనాలు రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ, చిట్టచివరి వ్యక్తికీ చేరేలా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, దీనిపై రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపడతామని ముఖ్యమంత్రి ప్రకటించారు.

## వైకాపా హయాంలో భారీ లిక్కర్ స్కామ్

అమరావతి,సెప్టెంబర్18(ఆర్ఎన్ఎ): వైకాపా ప్రభుత్వంలో భారీ మద్యం కుంభకోణం జరిగిందని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. నాసిరకం మద్యం సరఫరా చేసి ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీశారన్నారు. ఇందులో వందలకోట్లు దుర్వినియోగం జరిగిందని అన్నారు. బెల్టుషాపులు, నకిలీ మద్యం అమ్మకాలపై శాసన మండలిలో చర్చ సందర్భంగా వైకాపా ఎమ్మెల్సీలు తోట త్రిమూర్తులు, శివరామిరెడ్డి అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. మద్యం విషయంలో అంతా మంచి జరిగిందని వైకాపా చెప్పడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. మద్యం కుంభకోణంపై సిట్ విచారణ జరుగుతోంది.. త్వరలో వాస్తవాలు బయటకు వస్తాయని మంత్రి అన్నారు. మద్యం దుకాణదారులు తప్పు చేస్తే జరిమానా, రెండోసారి తప్పు చేస్తే లైసెన్స్ సస్పెండ్ చేస్తున్నాం. సరఫరా పర్యవేక్షణకు పటిష్ఠ వ్యవస్థను ఏర్పాటు- చేసి అమలు చేస్తున్నాం. రాష్ట్రంలో లిక్కర్ పాలసీని చాలా పారదర్శకంగా అమలు చేస్తున్నాం. మనం అమలు చేసే పాలసీని పక్క రాష్ట్రాలు కూడా అధ్యయనం చేస్తున్నాయి. మద్యాన్ని ఆదాయ వనరుగా ప్రభుత్వం ఎప్పుడూ చూడలేదు. నాసిరకం మద్యం అమ్మినవారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటున్నాం. రాష్ట్రంలో లిక్కర్ వల్ల చనిపోయినట్లుగా ఎక్కడా కేసు నమోదు కాలేదని కొల్లు రవీంద్ర తెలిపారు.

## కొదలమడుగు గ్రామంలో మారెమ్మ ఆలయానికి

## 1లక్ష రూపాయలు విరాళంగా అందించిన మాజీ శాసనసభ్యులు డాక్టర్ ఎంఎస్ బాబు.

బంగారుపాళ్యం సెప్టెంబర్ 18.

చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం కొదలమడుగు గ్రామంలో మారెమ్మ ఆలయానికి పూతలపట్టు నియోజవర్గం మాజీ శాసనసభ్యులు డాక్టర్ ఎంఎస్ బాబు యూత్ అధ్యక్షులు తంగముత్తు ఆధ్వర్యంలో 1లక్ష రూపాయలు విరాళంగా అందించారు. బంగారుపాళ్యం మండలంలో గురువారం ఎమ్మెస్ బాబును కలసిన గ్రామ యూత్ అధ్యక్షులు తంగముత్తు వారి బృందం ఆధ్వర్యంలో దుశ్యాలువలతో ఘనంగా సత్కరించి బొకే అందించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తంగముత్తు మాట్లాడుతూ, తమ గ్రామంలో మారెమ్మ ఆలయ నిర్మాణం కోసం పూతలపట్టు మాజీ శాసనసభ్యులు బంగారుపాలెం మండలానికి గురువారం రావడంతో ఆలయ కమిటీ వారు సంప్రదించగా

మారమ్మ ఆలయ అభివృద్ధి కోసం 1 లక్ష రూపాయలు విరాళంగా ఎమ్మెస్ బాబు అందించారు. దీంతో కొదలమడుగు గ్రామస్తులు ఎమ్మెస్ బాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు.కొదలమడుగు గ్రామపంచాయతీ తంగముత్తు ఆధ్వర్యంలో నాట్టామై వెంకటేష్, కోదలమడుగు ఆలయ ధర్మకర్త చక్రవర్తి, కనకరాజు, వాసు, మునిరత్నం, చంద్రశేఖర్ కదిరి



వేలు, బాబు, బాలన్, తులసి, మొగలింగం, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపక్షహోదా కాదు.. సభకు వచ్చి మాట్లాడు

జగన్ ప్రతిపక్ష హోదా అడగటం మానేసి అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై చర్చించాలి అంటూ అచ్చెన్నాయుడు హితవుపలికారు. వైసీపీ నేతలపై శాసనమండలి చీఫ్ విప్ పంచమర్తి అనురాధ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిన జగన్, వైసీపీ నేతలు బావిలో దూకాలంటూ మండిపడ్డారు. పోలవరం కట్టనందుకు జగన్ బావిలో దూకాలన్నారు. శాసనమండలిలో వైసీపీ ఎమ్మెల్సీలు పిచ్చి పిచ్చి ప్రశ్నలు అడిగి సమాధానం వినకుండా సభ నుంచి పారిపోతున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. వార్డు మెంబర్‌గా కూడా గెలవని సజ్జల కూటమిపై విమర్శలు చేస్తున్నారన్నారు. వైసీపీ నేతలు బయట ఉండి పిచ్చిపిచ్చి విమర్శలు చేస్తే సహించమని.. సభకు వచ్చి మాట్లాడాలని అనూరాధ హితవు పలికారు.

## నేపాల్ ప్రధాని సుశీలా కార్కీకు మోడీ ఫోన్

న్యూఢిల్లీ,సెప్టెంబర్18(

నేపాల్‌లో శాంతి స్థాపనకు తమ సంపూర్ణమద్దతు ఉంటుందని ప్రధాని మోదీ ప్రకటించారు. ఈ మేరకు ప్రధాని సుశీల కార్కీకు మోడీ సందేశం పంపారు. సోషల్ మీడియాపై నిషేధం, అవినీతి వ్యతిరేక నిరసనలతో కొన్ని రోజుల క్రితం అట్టు-డికిన నేపాల్ లో పరిస్థితులు కుదుటపడ్డాయి. ఈ క్రమంలో ఆ దేశంలో శాంతి స్థాపనకు భారత్ అండగా ఉంటుందని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు.తాత్కాలిక ప్రభుత్వ ప్రధానిగా ఇటీవల బాధ్యతలు తీసుకున్న మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుశీలా కార్కి తో ఆయన ఫోన్‌లో మాట్లాడారు. ఈ సంభాషణకు సంబంధించిన విషయాలను మోదీ ఎక్స్‌లో పంచుకున్నారు. సుశీలా కార్కీతో అద్భుతమైన సంభాషణ జరిగిందని పేర్కొన్నారు. నిరసనల్లో ప్రాణాలు కోల్పోయినవారికి సంతాపం వ్యక్తం చేసినట్లు తెలిపారు. శాంతి, స్థిరత్వం పునరుద్ధరణకు ఆమె చేసే ప్రయత్నాలకు భారత మద్దతును పునరుద్ఘాటించినట్లు- మోదీ వెల్లడించారు. సామాజిక మాధ్యమాల నిషేధంతో మొదలై.. అవినీతికి వ్యతిరేక ఉద్యమంగా మారిన నేపాల్ ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. దీంతో ప్రధాని కేపీ శర్మ సహా పలువురు మంత్రులు తమ పదవులకు రాజీనామా చేశారు. ఈ క్రమంలోనే సుశీలా కార్కీని తాత్కాలిక ప్రధానిగా జెన్-జీ ఎంపిక చేసింది. గత శుక్రవారం ఆమె ప్రధానిగా ప్రమాణస్వీకారం చేశారు. కార్కీ సిఫార్సు మేరకు దేశ అధ్యక్షుడు రామచంద్ర పౌడెల్ పార్లమెంటు-ను రద్దు చేశారు. 2026 మార్చి 5న ఎన్నికలు నిర్వహించనున్నట్లు- ఆయన ప్రకటించారు.

## ఎయిడ్స్ , మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు

కందుకూరు,

మదర్ ల్యాండ్ సొసైటీ స్వచంద సంస్థ ఆధ్వర్యం హెచ్ ఐ వి/ ఎయిడ్స్ , మత్తు పదార్థాల వినియోగం పై అవగాహన కార్యక్రమం ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ మరియు డిస్ట్రిక్ట్ ఎయిడ్స్ ప్రివెన్షన్ కంట్రోలు యూనిట్ సహకారంతో మదర్ ల్యాండ్ సొసైటీ స్వచంద సంస్థ ఆధ్వర్యంలో కందుకూరు గవర్నమెంట్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల , ఓగురు సిద్దార్థ హైస్కూల్, గుడ్లూరు అభ్యుదయ హైస్కూల్లో హెచ్ ఐ వి/ ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఓ ఆర్ డబ్ల్యు లావణ్య మాట్లాడుతూ హెచ్ ఐ, ఎయిడ్స్ ,మరియు యువత మత్తు పదార్థాల వినియోగం వలన యువత భవిష్యత్తు మీద ప్రభావం ఉంటుందని వాటికి యువత దూరంగా ఉండాలని 2017ఎయిడ్స్ చట్టం గురించి హెల్ఫ్ లైన్ నెంబర్



1097 ఉపయోగించి హెచ్ ఐ వి గురించినా సమాచారం తెలుసుకోవచ్చునని , హెచ్. ఐ వి. నాలుగు విధాలుగా వస్తుంది అని, సురక్షితం కానీ లైంగిక సంబంధాలు, సురక్షితం కానీ సూదులు సిరంజులు, పరీక్షించ బడనీ రక్తం , హెచ్ ఐ వి ఉన్న తల్లి నుంచి బిడ్డకు వస్తుందని చెప్పారు, హెచ్ ఐ వి అంటూ వ్యాధి కాదని అంటించుకునే వ్యాధి అని,



ప్రతి ఒక్కరు దీని పై అవగాహన కలిగి ఉండాలి , ఏ ఆర్ టి మందులు వాడటం వల్ల తమ జీవిత కాలాని పెంచుకోవచ్చని చెప్పారు, ఈ కార్యక్రమంలో ఓ ఆర్ డబ్ల్యు లావణ్య పి ఇ లీలమ్మ, మరియు,హెడ్మాస్టర్ వి శైలజ,మరియు జి.బాబురావు ,ప్రేమ సిబ్బంది విద్యార్థి, విద్యార్థులు , పాల్గొనడం జరిగింది

## దసరా ప్రయాణికులకు శుభవార్త

(

హైదరాబాద్,సెప్టెంబర్18(ఆర్ఎన్ఎ): దసరా, బతుకమ్మ పండుగల సీజన్ సమీపిస్తుండటంతో, సొంత గ్రామాలకు వెళ్లే ప్రయాణికుల కోసం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. పండుగ రద్దీని దృష్టిలో ఉంచుకుని అదనపు సర్వీసులను నడపాలని నిర్ణయించింది. ప్రజల ప్రయాణాన్ని సురక్షితంగా, సౌకర్యవంతంగా మార్చడమే లక్ష్యంగా ఆర్టీసీ ఈ చర్యలు చేపట్టింది. ఈ పండుగ సీజన్‌లో ప్రయాణికుల రద్దీని సులభతరం చేయడానికి, టీ-జీఎస్ఆర్టీసీ సెప్టెంబర్ 20 నుంచి అక్టోబర్ 2 వరకు ఏకంగా 7,754 స్పెషల్ బస్సులను నడపనుంది. ఈ బస్సులలో, 377 సర్వీసులకు ఆన్‌లైన్ రిజర్వేషన్ సౌకర్యం కల్పించబడింది. దీంతో ప్రయాణికులు ఇంటి నుంచే తమ టిక్కెట్లను బుక్ చేసుకోవచ్చు, తద్వారా కౌంటర్ల వద్ద నిరీక్షణ తప్పించుకోవచ్చు. సెప్టెంబర్ 30 న సద్దుల బతుకమ్మ , దసరా రోజు రోజుల్లో సొంత ఊళ్లకు వెళ్లే ప్రయాణికుల సంఖ్య భారీగా ఉండే అవకాశం ఉంది. ఈ రద్దీని తట్టుకోవడానికి ప్రధాన బస్టాండ్ల నుంచి ప్రత్యేక బస్సులు అందుబాటులోకి వస్తాయి. అలాగే, పండుగలు ముగిసిన తర్వాత తిరిగి నగరానికి వచ్చేవారి సౌకర్యార్థం అక్టోబర్ 5, 6 తేదీల్లో కూడా ప్రత్యేక బస్సులు నడపనున్నారు. ఈ ప్రత్యేక బస్సుల ద్వారా, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సులభంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవచ్చు. అదనపు ఛార్జీలు లేకుండానే సాధారణ బస్సుల టికెట్ ధరలకే ఈ సేవలు లభ్యం అవుతాయి. దసరా పండుగను ఆనందంగా జరుపుకోవడానికి ఊరెళ్లే ప్రయాణికులు ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ అధికారులు కోరారు. మరిన్ని వివరాల కోసం టీ-జీఎస్ఆర్టీసీ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు లేదా సమీపంలోని బస్టాండ్‌లో విచారించవచ్చు.

# తంబళ్లపల్లిలో కుండపోత వర్షం...

**-బుధవారం రాత్రి ఒక్కరోజే 86.2మి.మీ వర్షపాతం -పొంగి పొర్లుతున్న చిన్నేరు దబ్బలగుట్ట ప్రాజెక్టులు**

**-చిట్టడివిని తలపిస్తున్న జలాశయాల కట్టలు**





తంబళ్లపల్లి- , సెప్టెంబర్ 18:తంబళ్లపల్లె మండలంలో రికార్డు స్థాయి వర్షపాతం నమోదైంది. బుధవారం ఉదయం నుంచి గురువారం ఉదయం వరకూ అత్యధికంగా 86.2 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైందని మదనపల్లె డిప్యూటీ డీఎస్ఓ కొండయ్య తెలిపారు. గురువారం అర్ధరాత్రి 12:30 నుంచి 3 గంటల వరకూ కురిసిన వర్షపాతమే 86.2 మిమీగా వర్షపాతం నమోదవడం విశేషం. చెరువులు, కుంటలు, చెక్ డ్యాంలు పొంగి పొర్లుతున్నాయి.

తంబళ్లపల్లె మండలంలో ఇటీవల కురుస్తున్న వర్షాలకు పలు చెరువులు, కుంటలు, ప్రాజెక్టులు జలకళను సంతరించుకున్నాయి. ఇటీవల అడపా దడపా కురుస్తున్న వర్షాలకు కుంటలు, చెక్ డ్యాంలు, ప్రాజెక్టులలోకి నీరు వచ్చి చేరుతుండగా..బుధవారం రాత్రి కురిసిన కుండపోత వర్షానికి కోసువారిపల్లె బయమ్మ చెరువు, పరసుతోపు పంచాయతీలోని చిన్నేరు జలాశయం, దేగల వారిపల్లె వద్ద గల దబ్బలగుట్ట ప్రాజెక్టు పొంగి ప్రవహిస్తున్నాయి. చిన్నేరు, దబ్బల గుట్ట జలాశయాలను 2009లో కాంగ్రెస్ ప్రభుత్వంలో జలయజ్ఞంలో భాగంగా సుమారు 3వేల ఎకరాలకు నీరందించాలనే లక్ష్యంతో నిర్మించారు. బుధవారం రాత్రి కురిసిన వర్షానికి పెద్దేరు ప్రాజెక్టులోకి ఎగువ నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది.పెద్దేరు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 560ఎంసీఎఫ్టీలు కాగా.. ప్రస్తుతం 360ఎంసీఎఫ్టీల నీరుంది.

**-చిట్టడివిని తలపిస్తున్న చిన్నేరు, దబ్బలగుట్ట ప్రాజెక్టు కట్టలు**

ఇటీవల మండలంలో అడపా దడపా కురుస్తున్న వర్షాలకు చిన్నేరు, దబ్బల గుట్ట ప్రాజెక్టుల కట్టలపై పెద్ద పెద్ద కంప చెట్లు, ముళ్ల పొదలు మొలిచి చిట్టడివిని తలపిస్తున్నాయి.ఈ ప్రాజెక్టులపై అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో కట్ట మొదటి నుంచి చివరి వరకూ కంప చెట్లు మొలిచి కనీసం నడవలేని పరిస్థితి నెలకొంది.చిన్నేరు, దబ్బల గుట్ట ప్రాజెక్టులు పూర్తయిన మొదట్లో చూడడానికి వచ్చే సందర్శకులతో కళకళలాడేవి. సెలవు రోజుల్లో, పండుగ దినాల్లో నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుంచి కుటుంబ సమేతంగా ప్రాజెక్టుకు వచ్చి ఉదయం నుంచి సాయంత్రం వరకూ ఉల్లాసంగా ఉత్సాహంగా గడుపుతూ సేద తీరేవారు.ఇప్పుడు పొంగి పొర్లుతున్నా కట్టలు కంప చెట్లతో నిండిపోయిచిట్టడువుల్లా ఉండడంతో అటువైపు ఎవరూ కన్నెత్తి చూడడం లేదు. సంబంధిత అధికారులు స్పందించి కట్టలపై పెరిగిన కంప చెట్లు, ముళ్ల పొదలను తొలగించాలని స్థానిక ప్రజలు, రైతులు కోరుతున్నారు.



## స్కాట్ అండ్ గైడ్స్ తో క్రమశిక్షణ, దేశభక్తి

**-బాలక వారిపల్లె ఉన్నత పాఠశాలలో నూతన స్కాట్ యూనిట్ ప్రారంబం**




తంబళ్లపల్లి- సెప్టెంబర్ 18:స్కాట్ అండ్ గైడ్స్ తో విద్యార్థుల్లో క్రమశిక్షణ, దేశ భక్తి, అంకిత భావం పెంపొందుతాయని మాజీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కత్తి నరసింహా రెడ్డి,జిల్లా భారత్ స్కోట్స్ కార్యదర్శి పడి తాటి నరసింహా రెడ్డి అన్నారు.గురువారం మండలంలోని బాలక వారిపల్లె ఉన్నత పాఠశాలలో స్కాట్స్ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఆజాద్ స్కాట్ ట్రూప్ నూతన యూనిట్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..విద్యార్థుల్లో క్రమశిక్షణ, సేవా భావము,ధైర్య సాహసాలు పెంపొందించాలనే లక్ష్యంతో మారుమూల గ్రామీణ ప్రాంతమైన బాలకవారిపల్లి పాఠశాలలో నూతన స్కాట్స్ యూనిట్ ను ప్రారంభించడం హర్షణీయమన్నారు.స్కాట్స్ శిక్షణ ద్వారా విద్యార్థుల్లో శారీరక దారుఢ్యంతో పాటు మానసిక వికాసం, ఉజ్వల భవిష్యత్తు,ఉన్నత విలువలు సమకూరుతాయన్నారు.ఎంఈఓలు త్యాగరాజు, నాగ సుబ్బారాయుడు మాట్లాడుతూ.. మండలంలోని ప్రతి పాఠశాలలో స్కోట్స్ యూనిట్ లను ఏర్పాటు చేయాలని స్కాట్ అధికారులకు తెలిపారు.అనంతరం రాష్ట్ర స్కాట్ శిక్షణ టీచర్లు ఏఎల్టీ ఉమాపతి,హెచ్డబ్ల్యూబి ఇమామ్ సాహెబ్ లు విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించి స్కాట్స్ యూనిట్ లోకి ఆహ్వానించారు.అనంతరం స్కాట్స్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏఎస్ఓసీ లక్ష్మీ కర్,హెచ్ఎం రమేష్ బాబు,టీడీపీ నాయకులు మదన్ మోహన్ రెడ్డి,సర్పంచి వేణుగోపాల్ రెడ్డి,ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిధిలో ఉన్న వివిధ శాఖల అధికారులు అందరూ ప్రజల అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలి

### - శాసన సభ్యులు రోషన్ కుమార్



ఏలూరు, జిల్లా ప్రతినిధి -ప్రసాద్(శుభోదయం న్యూస్): ఏలూరు జిల్లా కామవరపుకోట మండలం లో స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీడీవో ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం జరిగింది ఈ సమావేశమునకు ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ హాజరయ్యారు, ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు మాట్లాడుతూ వారు చేస్తున్న పనులపై రిపోర్ట్ ఇవ్వడం జరిగింది ఆ తర్వాత శాసనసభ్యులు వారు ఇకనుంచి జరిగే సర్వసభ్య సమావేశానికి అధికారులందరూ కూడా పూర్తి రిపోర్ట్ తో రావాలని ఆదేశించారు అలాగే యూరియా కొరత కూడా ఎక్కడ లేదని రైతులకు సరిపడినంత లభిస్తుందని తెలియజేశారు ఏలూరు టు జంగారెడ్డిగూడెం రోడ్లు పరిస్థితి మెరుగుపడాలని త్వరలోనే రోడ్లన్నీ కూడా పూర్తి చేయించే బాధ్యత తీసుకుంటానని ఈ విషయం లొ చాలా భాద పడుతున్నాను అని తెలియజేసారు, కార్యక్రమం ముగింపు లొ 26 మంది సీఎంఆర్ఎఫ్ లబ్దిదారులకు 18 లక్షల 6 వేల రూపాయలు,చెక్కుల రూపంలో అందించారు, ఈ కార్యక్రమంలో మండల వివిధ శాఖల అధికారులు, మండల కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## సత్యనారాయణ స్వామిని దర్శించుకున్న ఏఎంసీ చైర్మన్ దంపతులు.

ఏలూరు, జిల్లా ప్రతినిధి- ప్రసాద్(శుభోదయం న్యూస్ ): ఏలూరు జిల్లా లింగపాలెం మండలం రంగాపురం లో రెండవ అన్నవరం గా ప్రసిద్ధి గాంచిన భూనీలదేవి సహిత రంగాపురం సత్యనారాయణ స్వామి ఆలయాన్ని దర్శించిన చింతలపూడి ఏఎంసి చైర్మన్ దుర్గాపార్వతి మధుబాబు దంపతులు. నూతనంగా ఏఎంసి



పదవికి ఎంపికైన తరువాత సత్యనారాయణ స్వామి ఆలయానికి వచ్చి స్వామి వారి దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రెండవ కాశీగా ప్రసిద్ధి చెందిన పురాతన దేవాలయం ఆసన్నగూడెం శివాలయం లో అభిషేకాలు నిర్వహించారు. సత్యనారాయణ స్వామి దర్శనం అనంతరం రంగాపురం సర్పంచ్ ముసునూరి రామును ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలువురు కూటమి నాయకులు ఏఎంసి చైర్మన్ దంపతులను దుశాలవాలుతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున జనసేన నాయకులు పాల్గొన్నారు.



## మండల స్థాయి క్రీడా పోటీలు చాట్రాయి మండల ప్రతినిధి చంద్రశేఖర్

ఏలూరు జిల్లా(శుభోదయం న్యూస్): చాట్రాయి మండలంలో చిన్నంపేట జెడ్ పి హెచ్ స్కూల్ లో మండల స్థాయి ప్రారంభించిన ఎం ఈ ఓ విద్యాశాఖ అధికారి మాసగిరి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడారంగంలో కూడా రాణించాలని క్రీడల ద్వారా శారీరక దారుఢ్యం మానసిక వికాసం కలుగునని, విద్యార్థులు క్రమశిక్షణను అలవర్చుకొని పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. మండల సీనియర్ ఉపాధ్యాయులు బక్కయ్య మాటలాడుతూ విద్యార్థులు క్రీడలలో పాల్గొనాలని క్రీడలలో కూడా ఉన్నత స్థాయికి చేరుకోవచ్చునని, అలాగని చదువును నిర్లక్ష్యం చేయకూడదని విద్యార్థులకు సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి ఏ లక్ష్మీ మాట్లాడుతూ కేవలం క్రీడలలో సాధించిన విజయాలను బట్టి ఉన్నత హోదాలో ఉండవచ్చునని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల నుండి 200 మందికి పైగా విద్యార్థులు మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యా యులు, పీ వోలు ఎస్ఎంసి చైర్మన్లు పాల్గొన్నారు.



## ఎలక్ట్రికల్ కరెంటు స్తంభలు ఏర్పాటుచేసిన శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

రేణిగుంట
జ్యోతి నగర్ లో పత్తిని కులం ఏరియా 15 సంవత్సరాలుగా ఎలక్ట్రికల్ కరెంటు స్థంభం లేకుండా ఇబ్బంది పడుతున్న పత్తిని కులం గ్రామస్తులు ఈ మధ్యకాలంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి స్థానిక రేణిగుంట పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన శ్రీకాళహస్తిఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ వారికి ఆదేశాలు ఇవ్వగా ఈ పరిష్కారం కొత్తగా కరెంటు స్థంభం కొత్త లైన్ రావడం వల్ల ఈ పరిష్కరించడం జరిగింది. పత్తినికులం గ్రామస్తులు సుధీర్ అన్నకి ధన్యవాదాలు అలాగే గ్రామపంచాయతీ సెక్రటరీ ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ కి ధన్యవాదాలు తెలిపారు. జ్యోతి నగర్ యూనిట్ ఇంచార్జ్ ఎస్. బాబు మాట్లాడుతూ మా సుధీర్ అన్న వెంటనే పత్తిని కులం పనులు చేయించారని మా అన్నకి ఎప్పుడు మేము రుణపడి ఉంటామని వెంట వెంటనే పనులు చేస్తున్నారనితెలియజేశారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా, జ్యోతి నగర్ యూనిట్ ఇంచార్జ్ ఎస్ ,బాబు, టిడిపి మహిళా అధ్యక్షురాలు మేరీ అక్క, చైతన్య (అప్పు),జీవి కృష్ణ, వి .రామ్మూర్తి, డి. మనోహర్ టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటీపి విధానాన్ని రద్దు చేయాలి

### -: స్టాంప్ రైటర్స్ అండ్ వెండర్స్ అసోసియేషన్.



నంద్యాల రిపోర్టర్/ మోహన్(శుభోదయం న్యూస్ ): నంద్యాల దస్తావేజు లేఖర్ల సమ్మె (పెన్ డౌన్) గురువారం ప్రారంభమైంది. స్థానిక సబ్ రిజిస్టర్ కార్యాలయం నుండి నినాదాలు చేస్తూ తహసీల్దార్ కార్యాలయం ఎదుట దీక్షలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా స్టాంప్ రైటర్స్ అండ్ వెండర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్సులు ఫరూక్, రమేష్ లు మాట్లాడుతూ నేటి నుండి వరసగా మూడు రోజులు తమ పనులకు స్వస్తి పలికి పెన్ డౌన్ ప్రకటించి సమ్మె చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ప్రభుత్వం అనుసరిస్తున్న 2.0 విధానంలోని ఆధార్ ఓటిపి, మొబైల్ ఓటిపి, పిడిఎఫ్ ఫీడింగ్ సమస్యలు, ప్రైవేట్ అటెండెన్స్ వగైరా సమస్యల వల్ల ప్రజల రిజిస్ట్రేషన్ వ్యవహారాలకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఈ సమస్యలను ప్రభుత్వం త్వరితగతిన పరిష్కరించాలని డిమాండు చేస్తూ నంద్యాల జిల్లాకు చెందిన యావత్తు దస్తావేజు లేఖర్లు సమ్మెను చేపడుతున్నట్లు వారు పేర్కొన్నారు. నేటి నుండి రాష్ట్రవ్యాప్తంగా కూడా స్టాంప్ వెండర్లు సమ్మె చేస్తున్నట్లు వారు తెలిపారు. ప్రభుత్వం దిగివచ్చి తమ సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఇందుకు పట్టణ, గ్రామ ప్రజలు సహకరించవలసినదిగా కోరుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అసోసియేషన్ నాయకులు మాలిక్, శివరాం, సుబ్రహ్మణ్యం, ప్రసాద్, భాష, ఆది నారాయణ రెడ్డి, హుసేన్ తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ లో 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యం

## -రైతుల సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కరించాలి

ఏలూరు, జిల్లా ప్రతినిధి -ప్రసాద్(శుభోదయం న్యూస్ ): రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యం సేకరణ జరగాలి ఈ-పంట, ఈ-కెవైసి నమోదు నూరుశాతం పూర్తి చేయాలిఖరీఫ్ ధాన్యం సేకరణపై ముందస్తు ప్రణాళికపై అధికారులకు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి దిశా నిర్దేశంరానున్న ఖరీఫ్ లో



ఏలూరు జిల్లాలో 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా పటిష్టమైన ప్రణాళికలతో ఏర్పాట్లు చేయాలనీ జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని గౌతమీ సమావేశపు హాలులో గురువారం రానున్న ఖరీఫ్ లో ధాన్యం సేకరణపై ముందస్తు ప్రణాళికపై నిర్వహించిన సమావేశంలో అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఖరీఫ్ ధాన్యం సేకరణలో రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. రైతులు ఎదుర్కోబోయే సమస్యలను అధికారులు ముందుగానే గుర్తించి వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ప్రస్తుత ఖరీఫ్ లో లక్షా 91 వేల 534 ఎకరాలలో ఖరీఫ్ సాగవుతుండగా, 5 లక్షల 74 వేల 552 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా ఉందని, దానిలో 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ను రైతుల నుండి మద్దత్తు ధరకు సేకరించేలా అధికారులు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలన్నారు. ఖరీఫ్ లో ధాన్యంను తేమ శాతం ను అనుసరించి క్వింటాలుకు కామన్ రకమును రూ 2369 మరియు గ్రేడ్ ఏ రకమును రూ. 2389 ల చొప్పున ప్రభుత్వం నిర్దేశించిన కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో గత సంవత్సరం 3. 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా నిర్ణయించామని, ప్రస్తుత ఖరీఫ్ లో గత లక్ష్యానికి అదనంగా 50 వేల మెట్రిక్ టన్నులతో మొత్తం 4 లక్షల మెట్రిక్ ధాన్యం సేకరణ లక్ష్యంగా నిర్ణయించామన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియకు ముందే గ్రామ స్థాయిలో ఈ-పంట, ఈ-కెవైసి నమోదు నూరుశాతం పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ధాన్యం కొనుగోలులో ఎటువంటి ఇబ్బంది లేకుండా కస్టోడియన్ అధికారులను నియమించాలని, మండల స్థాయిలో ధాన్యం కొనుగోలు కమిటీ ఏర్పాటుచేసి నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. ఏ ప్రాంతం నుండి ఎంతమేర ధాన్యం వస్తుంది అంచనా వేసి అందుకు అనుగుణంగా ధాన్యం సేకరణకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 265 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ధాన్యం నాణ్యత, పరిమాణం, తేమశాతంలో ఎలాంటి తేడా లేకుండా సజావుగు ఉండాలాగా పక్కా ప్రణాళిక అమలు చేయాలన్నారు. రైతులకు అనువైన విధంగా ధాన్యం సేకేరణ కేంద్రాలను రైస్ మిల్లులకు సమన్వయం చేయాలన్నారు. కంప్యూటర్లు గోనెసంచులు, వేయింగ్ మిషన్లు, తేమశాతం కొలిచే పరికరాలు కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాటు చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఏర్పాట్లను తహసీల్దార్ తనిఖీ చేయాలన్నారు. రైస్ మిల్లుల్లో యంత్రాలు కెపాసిటీ, పనితీరు, గోడౌన్ల నిల్వ, అగ్నిమాపక నియంత్రణ చర్యలు, సంబంధిత అంశాలను సంబంధిత అధికారులు ఖచ్చితంగా పరిశీలించాలన్నారు. ధాన్యం సేకరణ కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు జాప్యం లేకుండా రైస్ మిల్లులకు తరలించాలని, ధాన్యం సేకరణలో రైతులు, మిల్లర్లు, రవాణా పరమైన ఎటువంటి ఇబ్బంది లేకుండా అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. గోనెసంచుల సరఫరాలో ఎటువంటి సమస్యలు లేకుండా నాణ్యమైన గోనెసంచుల రైతులకు అందించాలన్నారు.
సమావేశంలో పాల్గొన్న రైస్ మిల్లర్స్ అసోషియేషన్ సభ్యులు, ట్రాన్స్ పోర్టర్లు, తదితరులు ధాన్యం సేకరణలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటామని కలెక్టర్ కు చెప్పారు.
సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ దేవకీదేవి, డిఎస్ఓ అబ్రహం, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజరు శివరామమూర్తి, జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఎస్ కె. హబీబ్ బాషా, ఉప రవాణా కమీషనరు షేక్ కరీం , డిసిఓ శ్రీనివాస్, డిసిఎంఎస్ బిఎం కృష్ణ మోహన్, ఎఫ్ సి ఐ డిఎం కె. పి . రెడ్డి, రైస్ మిల్లర్ల అసోషియేషన్ ప్రతినిధులు, ట్రాన్స్ పోర్ట్ అసోషియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు



## ప్రభుత్వ ఆమోదం పొందిన జంగారెడ్డిగూడెం పట్టణ మాస్టర్ ప్లాన్



ఏలూరు, జిల్లా ప్రతినిధి ప్రసాద్(శుభోదయం న్యూస్): ఏలూరు జిల్లా చింతలపూడి నియోజకవర్గంలోనీ జంగారెడ్డిగూడెం పట్టణానికి సంబంధించి రూపొందించిన మాస్టర్ ప్లాన్ ను ప్రభుత్వం ఆమోదించిందని శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ పేర్కొన్నారు లిఈ మేరకు ప్లానింగ్ డిపార్ట్మెంట్ చెందిన రీజనల్ డైరెక్టర్ శాసనసభ్యులు రోషన్ కుమార్ మాస్టర్ ప్లాన్ లో పొందుపరిచిన అంశాలను అవుటర్ రింగ్ రోడ్డు ఏర్పాటు, కమర్షియల్ జోన్, ఇండస్ట్రియల్ జోన్ ,రెసిడెన్షియల్ జోన్ లతోపాటు పట్టణంలో డిటిపిసి అప్రూవల్ పొందివున్న లేఅవుట్లు, ల్యాండ్ కన్వర్షన్ పొందినట్లు లేఅవుట్లు, పట్టణంలో ముఖ్య దేవాలయాలు కాలువలు విద్యాసంస్థలు పొందు పరిచినట్టు వివరించారుపట్టణానికి చెందిన ముఖ్య నాయకులు ప్రజలతో శాసనసభ్యులు సమావేశమై మాస్టర్ ప్లాన్ ను పరిశీలించి ఆమోదం తెలిపారులి.ఈ మేరకు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి వర్యులు శ్రీ కే నారాయణ గారితో చర్చించిన మీదట ప్రభుత్వం ఆమోదం తెలిపిందిలి. ఈ పరిణామంతో జంగారెడ్డిగూడెం పట్టణ అభివృద్ధికి , నిధుల లభ్యతకు మార్గం సుగమం అయింది అన్నారు.దాంతో పట్టణంలోని ముఖ్య నాయకులు ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారులి.

# మొగిలిచర్లలో జరిగిన హత్య కేసులో ముద్దాయిలు అరెస్ట్.

లింగసముద్రం కె సురేష్( శుభోదయం న్యూస్): లింగసముద్రం మండలం మొగిలిచర్ల గ్రామంలో జరిగిన కిరాతకపు హత్య కేసును గుడ్లూరు సి. ఐ మంగా రావు స్థానిక ఎస్.ఐ నారాయణ తో కలిసి ఎట్టకేలకు ముద్దాయిలను అరెస్టు చేశారు. గురువారం లింగసముద్రం పోలీస్ స్టేషన్ వద్ద ముద్దాయిలు సాదం రాజేంద్ర ప్రసాద్ (బొంతవారిపాలెం, వలేటివారి పాలెం మండలం),ఆవుల. శ్రీదేవి ( లింగసముద్రం మండలంలోని మొగిలిచర్ల)లను మధ్యాహ్నం 12 .30 గంటలకు లింగ సముద్రం స్టేషన్ నందు గుడ్లూరు సి. ఐ జి.మంగారావు గారు అరెస్ట్ చేయడం జరిగింది. వివరాల లోకి వెళితే మొగిలిచర్ల గ్రామంలో తేదీ 9.9.2025 నాడు రాత్రి, మృతుడు ఆవుల శ్రీనివాసులు తన ఇంటి వరండాలో మంచం మీద నిదరిస్తుంటే, ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు, మృతుడ్ని భలమైన ఆయుధ%శీ% తో కొట్టి చంపినారని లింగసముద్రం పోలీసే స్టేషన్ లో మృతుని పెద్ద కుమార్తె దాసరి మనీషా ఫిర్యాదు చేయగా, లింగ సముద్రం పోలీస్ స్టేషన్ లో హత్యకేసు గా నమోదు చేయగా సి. ఐ దర్యాప్తు కేసును దర్యాప్తు చేయగా, మృతుడు మొగిలిచర్ల గ్రామానికి చెందిన ఆవుల శ్రీనివాసరావుకు ఐదు సంవత్సరాల క్రితం తన భార్య అనారోగ్య కారణంగా మరణించి నందున, మృతుడు తన ఇంటి వద్ద ఒంటరిగా ఉంటూ, తన ఇంటి పక్కన నివసించే ఏ 2 తో సుమారు ఒక సంవత్సరం నుండి అక్రమ సంబంధం కలిగి ఉండగా, సుమారు రెండు నెలల నుండి ఏ 1, ఏ 2 తో అక్రమ సంబంధం కొనసాగిస్తున్నందున ఆ విషయం మృతునికి తెలిసి, వారిని చూసి, మృతునికి, ముద్దాయిలకి మధ్య అక్రమ సంబంధం విషయంలో మనస్పర్ధలు వచ్చి అసూయతో తేదీ 9.9.2025 అర్ధరాత్రి ముద్దాయిలిద్దరూ, మృతుడు తన ఇంటి వరండాలో మంచం మీద నిద్రిస్తుండగా మృతున్ని ఇనుప టెంట్ హుక్కుతో అతికిరాతకంగా కొట్టి చంపినారు. గుడ్లూరు సి. ఐ మంగా రావు కేసు దర్యాప్తు చేసి ముద్దాయిలను అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టు నందు హాజరు పరచడమైనది. ఈ కేసును ఛేదించిన గుడ్లూరు సి. ఐ, మంగారావు, దర్యాప్తులో సహకరించిన లింగసముద్రం ఎస్ ఐ నారాయణ, సిబ్బంధి ముని కృష్ణ, నారాయణ, మీరబాష,నఙ్రుల్లా, ప్రదీప్ కుమార్, శ్రీను తదితరులను పోలీస్ ఉన్నతాధికారులు అభినందించారు.

## డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ( డిజెఎఫ్ ) పెద్దపల్లి జిల్లా జాయింట్ సెక్రెటరీ గా నాగండ్ల రవి కుమార్ నియామకం

రామగుండం మండలం రిపోర్టర్(శుభోదయం న్యూస్): పెద్దపల్లి లో డెమొక్రటిక్ జర్నలిస్టు ఫెడరేషన్ (డి జె ఎఫ్ ) జర్నలిస్టుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించినారు. గురువారం రోజున నూతనంగా జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరిగినది. గోదావరిఖనికి చెందిన అక్షర రేఖ పెద్దపెల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నాగండ్ల రవి కుమార్ ని డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (డి జె ఫ్) పెద్దపల్లి జిల్లా జాయింట్ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన స్థానిక గోదావరిఖనికి చెందిన రిపోర్టర్స్ అభినందనలు తెలియజేసినారు.



## ప్రధాని మోదీ “మన్ కి బాత్” పెద్దపల్లి జిల్లా కో కన్వీనర్ గా మచ్చ విశ్వాస్ నియామకం



రామగుండం మండలం, రిపోర్టర్(శుభోదయం న్యూస్): ప్రధాని మోదీ “మన్ కి బాత్” కార్యక్రమం ద్వారా దేశ ప్రజలకు చేరవేస్తున్న సందేశాన్ని తెలంగాణ ప్రజలకు తెలియ చేసేందుకు జిల్లా వారీగా “మన్ కీ బాత్” కార్యక్రమం ప్రసారాన్ని నిర్వహించి, వారు పంచుకున్న విషయాలను ప్రజలకు చేరేలా చూసేందుకు నియమితులైన “మన్ కీ బాత్” పెద్దపల్లి జిల్లా కో కన్వీనర్ గా నన్ను నియమించిన రాష్ట్ర పార్టీ పెద్దలకు నాకు సహరించిన జిల్లా అధ్యక్షులు శ్రీ సంజీవ రెడ్డి కి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ మెరుగు హనుమంతు గౌడ్ గారికి,జిల్లా ప్రధాన కార్యదర్శి నా అన్న కోమల్ల మహేష్ అన్న కి కొండపర్తి సంజీవ్ కి మరియు జిల్లా,అసెంబ్లీ పార్టీ పెద్దలందరికీ నా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేసినారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్లను అప్పగింత -ఎస్సై నందికర్

గద్వాల్, జిల్లా ప్రతినిధి రమేష్(శుభోదయం న్యూస్): పోయిన సెల్ ఫోన్లను వెతికి పట్టుకున్న ఎస్సై నందికర్ గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ ల్లో బాధితులకు అప్పగించారు. ఎస్సై నందికర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని చిన్న తండా గ్రామానికి చెందిన శంకర్ నాయక్, శేషం పల్లి గ్రామానికి చెందిన సుధాకర్ రెడ్డి, కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు గ్రామానికి చెందిన చిన్న తిమ్మయ్య సెల్ ఫోన్లు పోయిందని సెప్టెంబర్ 5న మల్దకల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. వెంటనే సెల్ ఫోన్ పోగొట్టుకున్న ప్రాంతం వివరాలతో బాధితుల పేరు, చిరునామా, గుర్తింపు పత్రం, ఓటిపి కోసం ఫోన్ నెంబర్ ను ఫిర్యాదులో పొందుపరచాలని సూచించారు. ఆయా వివరాలతో పోర్టల్ లో నమోదు చేసిన అనంతరం పోగొట్టుకున్న ఫోన్ పనిచేయకుండా బ్లాక్ చేసి, ఎవరు వినియోగిస్తున్నారో గుర్తించేందుకు పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. ఐ ఎం ఈ ఐ (ఇంటర్నేషనల్ మొబైల్ ఎక్విప్ మెంట్ ఐడెంటిటి) నంబర్ సహాయంతో సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని బాధితులకు తిరిగి అప్పగించినట్లు ఎస్సై నందికర్ తెలిపారు.



## నందిన్నె గ్రామ పెద్దలు వాల్మీకి కులబంధువులుసమావేశం..

### వాల్మీకి మహర్షి జయంతి వేడుకలకు సంబంధించి దాతలు విరాళం...

గద్వాల్, జిల్లా ప్రతినిధి రమేష్(శుభోదయం న్యూస్): కే.టి.దొడ్డి మండలం నందిన్నె గ్రామంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఏర్పాట్లు గురించి వచ్చే నెల 07/10/2025 రోజు న వాల్మీకి మహర్షి జయంతి సంబరాలు గురిం చి సమావేశం కావడం జరిగింది.వాల్మీకి జయంతి రోజున రైతు సంబరాలు.మూడు బండ్ల గిరక పోటిలు..మొదటి బహుమతి..15016/- ధాత మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ నందిన్నె ప్రకాశ్ రావు,రెండో బహుమతి..10016/- ధాత కూరగయల సుక్క నర్సింహులు కానిస్టేబుల్ మల్లికార్జున్ నాయుడు.మూడో బహుమతి..5000/- ధాత కుర్వ డ్రైవర్ శ్రీను.వాల్మీకి కాషా యం శాల్వలు దాతలు..సర్పంచ్ చిన్న భీమా రాముడు ,తలారి బోలప్ప గారు,కోస్గి కుల్లాన్న వెంకటేష్ వాల్మీకి మహర్షి పటం ఊరేగింపు దాత..బోర్ బండి మహదేవ్...చేతిరాళ్ల పోటీలు.మొదటి బహుమతి..10016/- దాత ఆర్.తాయి రెడ్డి,రెండో బహుమతి.. 5000/- మాజీ ఛైర్మన్ డ్రైవర్ ఈరన్న,మూడో బహుమతి..3000/- దాత నెంబర్ భీమయ్య, కబడ్డీ పోటీలు..మొదటి బహుమతి..10000/- దాతలు మాజీ ఛైర్మన్ చిన్న నాగేష్ ,మీ సేవ మౌలాలి,రెండో బహుమతి..పెద్ద భీమా రాయుడు,మూడో బహుమతి.. 3000/- ధాత కోస్గి కుక్క నాగరాజు,వాల్మీకి దేవాలయం కి కలర్ ధాత... దోసాకాయల బి.తిరుపతి, గ్రామ పెద్దలు తదితరులు ఈ సమావేశంలో ఉన్నారు.!!



## నేడు కారంపూడిలోని ప్రభుత్వ వైద్యశాలలో మెగా వైద్య శిబిరం

### డాక్టర్స్ రమ్య మౌనిక ల ఆధ్వర్యంలోమహిళలకు ఉచిత వైద్య పరీక్షలు

కారంపూడి మండల, జర్నలిస్టు ఆర్కే(శుభోదయం న్యూస్): నేడు మండలంలోని కారంపూడి ప్రాథమిక వైద్యశాలలోస్వస్థ నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మహిళలకు బాలికలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు డాక్టర్స్ రమ్య మౌనికలు గురువారం తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన స్త్రీ శక్తివంతమైన కుటుంబం అనే ప్రోగ్రాంలో భాగంగా వారికిరక్త పరీక్షలు షుగరు బిపి క్యాన్సర్ అవసరమైన పరీక్షలు నిర్వహించి ఉచితంగా వైద్యము మరియు మందులు పంపిణీ చేయనున్నట్లు వారు తెలిపారు మహిళలు బాలికలు ఈ వైద్య సేవలను వినియోగించుకోవాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు

## 138 మందికి వైద్య పరీక్షలు

కారంపూడి మండల, జర్నలిస్టు ఆర్కే(శుభోదయం న్యూస్): మహిళల అభ్యున్నతి కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మహిళల అభ్యున్నతి కోసం సెప్టెంబర్ 17వ తేదీ నుండి అక్టోబర్ 2 తేదీ వరకు నిర్వహించే శక్తివంతమైన మహిళలు ఆరోగ్యవంతమైన కుటుంబం కార్యక్రమంలో భాగంగా మండలంలోని గాదెవారిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 138 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు గాదెవారిపల్లె వైద్యులు డాక్టర్ విజయ నాయక్ ఆధ్వర్యంలో 70 మందికి కంటి పరీక్షలు మహిళలకు రక్త పరీక్షలు క్యాన్సర్ తదితర వైద్య పరీక్షలు నిర్వహించి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు గ్రామ పెద్దలు దోమల బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిసరాల పరిశుభ్రత స్థూలకాయం మరియు మహిళలకు రుతుచక్రం గురించి థైరాయిడ్ బిపి షుగర్ నోటి క్యాన్సర్ గ ర్భాశయం క్యాన్సర్ రొమ్ము క్యాన్సర్ తదితరులపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం లక్ష్మారెడ్డి కంటి వైద్య నిపుణులు జివిఎల్ నారాయణ వైద్య సిబ్బంది రసూల్ విజయలక్ష్మి శ్రీనివాసరావు రామ్మోహన్ సిహెచ్ఓలు రాము విజయలక్ష్మి సాగర్ కీర్తన ఏఎన్ఎంలు రాణి సునీత షాహిన జయలక్ష్మి ఆశ వర్కర్లు సావిత్రి ఏసమ్మ మేరి వెంకటలక్ష్మి జానీ బేగం రమాదేవి తదితరులు పాల్గొన్నారు

## బాపట్ల ఫోటోగ్రాఫర్‌కు అంతర్జాతీయ అవార్డు




బాపట్ల(శుభోదయం న్యూస్): బాపట్ల ఫోటోగ్రాఫర్ డా.పి.వి.ఎస్ నాగరాజు కు అంతర్జాతీయ అవార్డు దక్కింది. (కే ఏ టి వి) ఫోటోగ్రఫీ వరల్డ్ కలకత్తా వారు ఆన్లైన్ లో ఆగష్టు నెల 2025 నిర్వహించిన ఫోటోగ్రఫీ పోటీల్లో బాపట్ల జిల్లా బాపట్ల మండలం ముత్తాయపాలెం గ్రామానికి చెందిన పవన్ క్లాసిక్ ఫోటోగ్రఫీ అధినేత పి .వి .యస్ నాగరాజు తీసిన వర్షంలో తాబేలు తో ఆడుకుంటున్న పాప ఛాయాచిత్రానికి ఓపెన్ కేటగిరిలో ఫస్ట్ అవార్డు లభించింది.సంస్థ వ్యవస్థాపకురాలు సుజాత మండల్ సోషల్ మీడియా ద్వారా అభినందనలు తెలియజేసారు. అవార్డు వచ్చిన సందర్భంగా బాపట్ల ఫోటోగ్రాఫర్స్ నాగరాజు ను అభినందించారు.

## స్మార్ట్ రైస్ కార్డులను పంపిణీ చేస్తున్న ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్

బాపట్ల(శుభోదయం న్యూస్): బాపట్ల మండలం మూలపాలెం గ్రామంలో బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ రైస్ప్రసాద్ చేతుల మీదగా స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీ,బాపట్ల మండలం మూలపాలెం గ్రామంలో స్మార్ట్ రైస్ కార్డులను ప్రజలకు పంపిణీ చేసిన లోకసభ ప్యానెల్ స్పీకర్ బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్,ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకత కోసం కూటమి ప్రభుత్వం ఈ కార్డులను అందుబాటులోకి తెచ్చిందని తెలిపారు. ఇకపై బియ్యం, పిండి, పప్పులు, నూనె వంటి సరుకులు నేరుగా లబ్ధిదారులకు చేరుతాయని, అవినీతి లేదా మధ్యవర్తుల దోపిడీకి అవకాశం ఉండదని ఎంపీ తెలియజేశారు.





## దొంగలను మీడియాకు వెల్లడించిన మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్...

బద్వేల్ నియోజకవర్గ%శీ%, రిపోర్టర్ శివారెడ్డి( శుభోదయం న్యూస్): బద్వేల్ పట్టణం వెంకటయ్య నగర్ లో పట్టపగలు ఓ ఇంటిలో దోపిడీకి పాల్పడ్డ కేసును చేదించిన పోలీసులు. తిరుపతికి చెందిన దిలీప్,కడపకు చెందిన నాయబ్ రసూల్ ఇద్దరు దొంగలు అరెస్ట్...
118 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు మీడియాకు వెల్లడించిన మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్ సిఐ లింగప్ప ఎస్ఐలు సత్యనారాయణ జయరామిరెడ్డి వారి సిబ్బంది పాల్గొన్నారు..

## భవిష్యత్తు పోరాట సభను జయప్రదం చేయాలి....

సిద్ధవటం మండల, విలేకరి జాకీర్ హుస్సేన్(శుభోదయం న్యూస్): విజయవాడలో ఎం.బి.కె విజ్ఞాన కేంద్రంలో అక్టోబర్ 12వ తేదీన జరగనున్న దశాబ్ద ఐక్యత - భవిష్యత్తు పోరాట సభను జయప్రదం చేయాలని సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ కడప జిల్లా అధ్యక్షుడు ఎం చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. సిద్ధవటంలోని ఎమ్మార్సీ వద్ద గురువారం భవిష్యత్తు పోరాట సభ గోడ పత్రాలను ఎంఆర్సి సిబ్బంది, పార్ట్ టైం ఉపాధ్యాయులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. పోస్టర్ను ఎంఆర్సి గోడకు అతికించి వారు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జేఏసీ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ సమగ్ర శిక్ష లో పనిచేస్తున్న అన్ని విభాగాల ఉపాధ్యాయులను ఇతర విభాగాల సిబ్బందిని క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు.
ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జేఏసీ ఏర్పడి దశాబ్ది కాలం పూర్తయిన నేపథ్యంలో అక్టోబర్ 12వ తేదీన దశాబ్ద ఐక్యత -భవిష్యత్తు పోరాట సభను ఏర్పాటు చేస్తున్నారని, సమగ్ర శిక్ష కింద పనిచేసే అన్ని విభాగాల ఉద్యోగులు హాజరుకావాలని ఆయన కోరారు.



## టీడీపీ విజయవాడ సెంట్రల్ ఆఫీసులో గ్రీవెన్స్‌లో పలు సమస్యలపై అర్జీలు.

సిద్ధవటం మండల, విలేఖరి జాకీర్ హుస్సేన్( శుభోదయం న్యూస్): నారా చంద్రబాబు నాయుడు గారి స్ఫూర్తి తో, నారా లోకేష్ గారి ఆధ్వర్యంలో, రాజంపేట ఇంచార్జి జగన్ మోహన్ రాజు గారి ఆదేశాలమేరకు టీడీపీ విజయవాడ సెంట్రల్ ఆఫీస్‌లో ఈరోజు పార్లమెంట్ కార్యదర్శి నాగముని రెడ్డి పలు సమస్యలపై గ్రీవెన్స్‌లో అర్జీలు సమర్పించారు.ఇందులో ముఖ్యంగా లింగంపల్లి ప్రొటెక్షన్ వాల్ అంశాన్ని ప్రస్తావించారు. పెన్నా ఏరు ఉధృతంగా పారేటప్పుడు పంట భూములకు నష్టం జరగకుండా శాశ్వత రక్షణ గోడ కట్టించాలంటూ విజ్ఞప్తి చేశారు. అలాగే హైస్కూల్ చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం అవసరమని వివరించారు.అదేవిధంగా, వంతాటిపల్లి కార్యకర్త మరణించిన సందర్భంలో ఆయనకు సభ్యత్వ కార్డు ఉన్నందున, పార్టీ ఇన్సూరెన్స్ క్లెయిమ్‌కు కావాల్సిన పత్రాలు సమర్పించినట్లు తెలిపారు.ఈ అర్జీలన్నీ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్తామని సెంట్రల్ ఆఫీస్‌లో ఉన్న పార్టీ నాయకులు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో సుదర్శన్ రెడ్డి, శ్రీనివాసులు, ప్రసాద్,జంగాలపల్లి శ్రీను పలువురు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



## కష్టపడే ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం

### -టిడిపి రాజంపేట ఇంచార్జి జగన్మోహన్ రాజు,

సిద్ధవటం మండల, విలేకరి జాకీర్ హుస్సేన్(శుభోదయం న్యూస్): సిద్ధవటం లో ప్రతి గ్రామంలో టిడిపి%జూ% బలోపేతానికి కృషి చేయాలన్నారు,అతి త్వరలో అన్ని సమస్యకు పరిష్కారం 0అవుతాయని హామీ ఇచ్చారు, ప్రతి పంచాయితీ నీ ప్రత్యేక దృష్టి సారిస్తాం కష్టపడే వారికి అండగా ఉంటా,సమైక్యంగా ఉంటే టీడీపీ కి తిరుగు లేదన్నారు, ప్రతి ఒక్కరి బయోడేటా అధిష్టానం వద్ద ఉందన్నారు,ఒక నెలలో ప్రతి కార్యకర్త సమస్యలు పరిష్కారం చూపుతాం, అన్నారు%శ్రీ %అధికారులు ప్రజలు నాయకులు తో కలిసి%శ్రీ% పని చెయ్యాలి,ప్రతి నాయకుని కి పనితీరు ఆధారంగా ప్రాధాన్యత కల్పిస్తాం,అధికారంలో ఉన్నాం,అందరిని కలుపుకు వెళ్ళా లన్నారు,రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని నాయకులు పని చెయ్యాలి,పార్టీ బలోపేతానికి కృషి చెయ్యండి,నేను అండగా ఉంటా,సిద్ధవటం టిడిపి శ్రేణులకు రాజంపేట టీడీపీ ఇంచార్జి శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు హామీ తో కూడిన దిశానిర్దేశం. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి , క్లస్టర్ ఇన్చార్జులు దారపునేని దశరథ రామ నాయుడు, యూనిట్ ఇన్చార్జులు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు సయ్యద్ జవహర్ భాష, మల్లు సంజీవరెడ్డి, డాక్టర్ వీరభద్రయ్య, సయ్యద్ ఖాజాపీర్ ఖాజా తెలుగుదేశం కార్యకర్తలు నాయకులు భారీగా పాల్గొన్నారు. పాల్గొన్నారు.





# శంకర్ పల్లి పట్టణంలోని రిత్విక్ కాలనీలో సీసీ రోడ్డు పనులు మొదలుపెట్టాలి......

శంకర్ పల్లి , ప్రతినిధి ప్రవీణ్(శుభోదయం న్యూస్): శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో గల రిత్విక్ కాలనీలో సిసి రోడ్డు పనులు త్వరగా ప్రారంభించాలని కాలనీవాసులు కోరుతున్నారు. నాలుగు నెలల క్రితం రిత్విక్ కాలనీలో సిసి రోడ్డు పనులకు చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య శంకుస్థాపన చేశారు. కాగా కాంట్రాక్టర్ రోడ్డుపై ఒక అడుగు మేర మట్టి తీసి నెలలు గడుస్తున్న సీసీ రోడ్డు వేయకపోవడంతో వర్షం నీటితో ఆ రోడ్డు నిండిపోతున్నది. దీంతో కాలనీవాసులు నరకయాతన అనుభవిస్తున్నారు. రోడ్డుపై నిలిచిన నీటిలోంచే నడకలు కొనసాగిస్తున్నారు. చిన్నపిల్లలు రోడ్డుపై నీరు నిలువ ఉండటంతో వారు ఎలాంటి ఆటలు ఆడుకోవడం లేదు. ఈ కాలనీలో సుమారు 65 ఇండ్లు ఉన్నాయి. ప్రతి సంవత్సరం లక్షల్లో ఇంటి పనులు చెల్లిస్తున్నారు. కాలనీలో రోడ్డుపై బుడద పేరుకుపోవడంతో పాదాచారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మున్సిపల్ అధికారులు వెంటనే సీసీ రోడ్డు నిర్మాణం పనులు చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.

# జాతీయ స్థాయి అత్య పత్య పోటీలకు జిల్లా క్రీడాకారులు ప్రయాణం



సిద్దిపేట, జిల్లా ప్రతినిధి(శుభోదయం న్యూస్): సిద్దిపేట జిల్లా అత్య పత్య అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా నుండి సబ్ జూనియర్ %బ%/14 విభాగం లో బాలురు"32"జాతీయ స్థాయి పోటీలకు, "25"జాతీయ స్థాయి బాలికలు జిల్లా నుండి మహారాష్ట్ర మల్కాపూర్ లో జరిగే జాతీయ స్థాయి పోటీలకు సిద్దిపేట్ కి జిల్లా క్రీడాకారులు క్రీడాకారినులు వెళ్లడం జరుగుతుంది ఇందులో బాలురు, బాలికలు పేర్లు సిఏచ్.సాత్విక,ఎస్ శరణ్య,ఎమ్. శ్రీరామ్, ప్రణయ్ కుమార్ వీళ్ళు బాల బాలికలు విభాగం లో బయలుదేరిన స్పోర్ట్స్ ఆఫీసార్ వెంకట్ నర్సయ్య, సాట్స్ వెంకటేశ్వర్ గౌడ్ సార్ క్రీడాకారులు, స్పోర్ట్స్ కన్వీనర్ పాల సాయి అన్న,చెర్మన్ జంగిటి శ్రీనివాస్, ప్రెసిడెంట్స్ ఇప్ప నరసింహ నాయుడు, వాయిస్ ప్రెసిడెంట్ పన్నల వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి బుస మహేష్, కోశాధికారి ఎండీ షాదుల్ల, జాయిన్ సెక్రటరీ రాజు, వెంకటేష్, సతీష్, ప్రవీణ్, నాగేందేర్, మల్లికా ప్రియంకా, శుభాకాంక్షలు తెలియజేశారు..

# అంగన్వాడీ సెంటర్లలో ప్రారంభమైన పోషణ మాసం

మేడ్చల్ మల్కాజ్గిరి, జిల్లా రిపోర్టర్ జి నరహరి(శుభోదయం న్యూస్): అడ్డగుట్ట లో జరిగిన పోషణ మాసం ప్రారంభోత్సవం కేంద్రం ప్రభుత్వం తలపెట్టిన పోషణ మాసం కార్యక్రమం లో భాగంగా ఈ నెల 17 సెప్టెంబర్ నుండి 16 అక్టోబర్ వరకు ప్రతి అంగన్వాడీ లో జరుపుకోవాలని సిడిపిఓ స్వప్న తెలిపారు. ఈ సందర్భంగా స్వప్న మాట్లాడుతూ సరైన పోషణతో ఆరోగ్యావంతమైన రష్టాన్ని నిర్మిద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమం లో సుపరవైజర్ సంధ్య ఇంకొంతమంది సుపరవైజర్ లు మరియు అంగన్వాడీ టీచర్లు అందరూ పాల్గొన్నారు





# ఎన్ టి పి సి లో ఘనంగా చిన్నారి సమన్వసిద్ధి జన్మదిన వేడుకలు

గోదావరిఖని టౌన్, రిపోర్టర్(శుభోదయం న్యూస్): స్థానిక ఎన్టిపిసి కృష్ణానగర్ కు చెందిన రామిళ్ళ సరిత-రవి దంపతుల ముద్దుల కుమార్తె చిన్నారి సమన్వ సిద్ధి జన్మదిన వేడుకలకు సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్, కాంగ్రెస్ పార్టీ నాలుగో డివిజన్ అధ్యక్షుడు బొడిగె భరత్ గౌడ్, సమతా సైనిక దళ్ నాయకులు ముడి మడుగుల సురేష్ లు హాజరై చిన్నారికి కేకు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ చిన్నారి ఆయురారోగ్యాలతో , అష్ట ఐశ్వర్యాలతో, సుఖ సంతోషాల తో చల్లగా వర్ధిల్లుతూ భవిష్యత్తులో గొప్ప స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు.

# నేడు శంకర్‌పల్లి జన్వాడలో 69వ ఎస్ జిఎఫ్ క్రికెట్ సెలక్షన్స్

శంకర్‌పల్లి ప్రతినిధి ప్రవీణ్(శుభోదయం న్యూస్): నేడు శంకర్‌పల్లి మండల పరిధిలోని జన్వాడలో 69వ ఎస్ జిఎఫ్ క్రికెట్ సెలక్షన్స్ క్రికెట్ గ్రౌండ్ నందు నిర్వహించడం జరుగుతుందని శంకర్‌పల్లి జోనల్ సెక్రెటరీ ప్రభాకర్ తెలిపారు. శంకర్‌పల్లి జోన్ లోని అన్ని పాఠశాలల క్రీడాకారులు అందరూ సద్వినియోగపర్చుకోగలరని కోరారు. ప్రతి పాఠశాల నుండి అండర్ -14 బాలురు ముగ్గురు క్రీడాకారులు మాత్రమే (2012 జనవరి 1తరువాత జన్మించినవారు)అండర్ -17 బాయ్స్ ముగ్గురు క్రీడాకారులు మాత్రమే (2009 జనవరి 1తరువాత జన్మించిన వారు) ప్రతి ఒక్కరు తమ పాఠశాల నుండి బోనఫైడ్, ఆధార్, ఎలిజిబిలిటీ, ఫారం నింపి తప్పకుండా తీసుకొని రావాలి, లేనిచో క్రీడల్లో పాల్గొనుటకు అవకాశం ఉండదన్నారు. అందరూ గమనించాలన్నారు. (ఎవరి క్రికెట్ కిట్టు వారే తీసుకురావాలి) మరిన్ని వివరాల కొరకు ఈ నెంబర్ ను (9912183921) సంప్రదించాలన్నారు.

# రైతులకు అండగా చక్రధర్ గౌడ్..

**-రైతులకు అన్యాయం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదు..**




సిద్దిపేట, జిల్లా ప్రతినిధి(శుభోదయం న్యూస్): సిద్దిపేట జిల్లా చిన్న కోడూరు మండలం కేంద్రంలోని యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా వద్ద రైతుల క్రాప్ లోన్ల రెన్యువల్ విషయంలో రైతులు తీసుకున్న క్రాప్ లోన్ అసలు మరియు ఇంట్రెస్ట్ పైసలు కట్టాలంటు ఇబ్బందులకు గురిచేస్తూ బ్యాంక్ సిబ్బందితో కొంత మంది దళారులు కలిసి వేధింపులకు గురిచేస్తున్నారు. చిన్నకోడూరు రైతులు ఇట్టి విషయాన్ని బిసివై పార్టీ తెలంగాణ రాష్ట నాయకులు చక్రధర్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లగా, చక్రధర్ గౌడ్ సదరు బ్యాంక్ మేనేజర్ ని ఇట్టి విషయమై నిలదీయడం జరిగింది. ఇకపైన రైతులను ఎలాంటి ఇబ్బందులకు గురిచేయ్యము అని బ్యాంక్ సిబ్బంది చెప్పడం జరిగింది. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలిగిన వారి పక్షాన పోరాడుతానని, రైతాంగానికి అండగా ఉంటానని చక్రధర్ గౌడ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు స్వచ్ఛంద, తదితరులు పాల్గొన్నారు.



# మల్దకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల తనిఖీ...

గద్వాల్, జిల్లా ప్రతినిధి రమేష్(శుభోదయం న్యూస్): జోగులాంబ గద్వాల జిల్లామల్దకల్ మండల కేంద్రంలోని ఇంటర్మీడి యట్ జిల్లా విద్యాధికారి ఎం.హృదయ రాజు నేడు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల ఫేషియల్ రిజిస్ట్రేషన్ ను పరిశీలించి, అధ్యాపకులకు యూడైస్ (UDISE), HRMS% పోర్టల్ లో సిబ్బంది వివరాలను సమగ్రంగా నవీకరించమని సూచించారు.అలాగే, విద్యార్థుల హాజరు శాతం మెరుగుపరచడానికి ప్రత్యేక శ్రద్ధ చూపించి, పాఠ్యాంశాలను నిరంతరం బోధిస్తూ అంతర్గత పరీక్షలను సమయా నుకూలంగా నిర్వహించడం ద్వారా ఉత్తీర్ణత శాతం పెంచేందుకు కృషి చేయాలని సూచించారు.జిల్లా విద్యాధికారి పలు రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులతో సమావేశమై, నిరంతర హాజరు ప్రాముఖ్యత, భవిష్యత్ లక్ష్యాల సాధన పై స్నేహపూర్వక సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి.కృష్ణ, అధ్యాపకులు నరసింహులు, రామాంజనేయులు గౌడ్, గోవర్ధన్ శెట్టి, భాగ్యలక్ష్మి, మాధురి, రాఘవేంద్ర, శ్రీకాంత్, బాలకృష్ణ, సుధాకర్, నీలవేణి, రంగస్వామి మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు...!

# జోగులాంబ గద్వాల జిల్లా ఎన్నికలు ఏకగ్రీవం



గద్వాల్, జిల్లా ప్రతినిధి రమేష్(శుభోదయం న్యూస్): జోగులాంబ గద్వాల జిల్లా ఎన్నికల నోటిఫికేషన్ 15-9-2025 రోజున ప్రకటించగా 16-9-2025 నుండి 17-9-2025 వరకు నామినేషన్ల నిర్ణీత గడువు ముగిసే వరకు కేవలం ఒకటే శేఖర్ ప్యానల్ నామినేషన్ వేయడంతో ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం శేఖర్ ప్యానెల్ ని విజేతలుగా ధ్రువీకరిస్తూ పూర్తి నివేదికను రాష్ట్ర అధ్యక్షులు ఎస్ కె హుస్సేన్ కి పంపడం పంపించారు ఈ ఎన్నికల ప్రక్రియకు సంబంధించి పూర్తి నివేదికను పరిశీలించిన అనంతరం ఎన్నికల కమిటీ సభ్యులు ఎం నరసింహయ్య శెట్టి ని మరియు ఆర్కే రామకృష్ణ ని ఫోన్లో సంప్రదించి వారి నివేదిక ఆధారంగా

జిల్లా అధ్యక్షులు : ఎస్.ఎస్.శేఖర్

ప్రధాన కార్యదర్శి : మునిస్వామి

కోశాధికారి :వెంకట్ రాములు ని విజేతలుగా ఆమోదం తెలుపుతున్నాము

# మల్దకల్‌లో స్వచ్ఛ భారత్



గద్వాల్, జిల్లా ప్రతినిధి రమేష్(శుభోదయం న్యూస్): ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75 సంవత్సరాల జన్మదిన పురస్కరించుకొని దేశవ్యాప్తంగా 15 రోజులు సేవా పక్షం కార్యక్రమంలో భాగంగా గురువారం జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రం మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఈ హాజరైన బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత స్వచ్ఛ భారత్ మీద ప్రత్యేక దృష్టిలో పెట్టుకొని దేశంలో ఆడపిల్లలకు ఆడవారి కోసం మరుగుదొడ్లు ,టాయిలెట్లు కట్టించడం జరిగింది .అదేవిధంగా దానితోపాటు మన యొక్క గ్రామపంచాయతీ గాని మున్సిపాలిటీ గాని అదేవిధంగా గ్రేటర్ మున్సిపాలిటీలో ట్రాక్టర్లలో చెత్త తీసుకోవడానికి వస్తున్నారు. గతంలో కన్నా దేశం ఈరోజు స్వచ్ఛంగా ఉండడానికి ప్రధానంగా నరేంద్ర మోడీ గారు ప్రధానమంత్రి అయిన తర్వాత కావున భవిష్యత్తులో కూడా ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేస్తారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం శరవేగంగా ముందుకెళ్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్ రెడ్డి జిల్లా సెక్రెటరీ దామ నాగరాజు జిల్లా కార్యవర్గ సభ్యుడు తిమ్మన్న జిల్లా కౌన్సిల్ మెంబర్ రెడ్డప్ప జంగం రాజశేఖర్ మండల ప్రధాన కార్యదర్శి తిమ్మప్ప బీజేవైఎం అధ్యక్షుడు శివప్రసాద్ ఈ శివప్రసాద్ గౌడ్ బి రాజు రజక నరసింహులు చంద్రన్న నరసింహులు మరియు తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు!!

# డ్రాప్ అవుట్ విద్యార్థులను గుర్తించి తిరిగి పాఠశాలల్లో చేర్పించిన ఉపాధ్యాయులు!!



గద్వాల్, జిల్లా ప్రతినిధి -రమేష్(శుభోదయం న్యూస్): కేటి దొడ్డి మండల పరిధిలోని పూజారి తాండా, గువ్వల దిన్నె గ్రామంలో పాఠశాలలకు రాని విద్యార్థులను గుర్తించి గురువారం కాంప్లెక్స్ నందిన్నె ప్రధానోపాధ్యాయులు విజయభాస్కర్ ఆధ్వర్యంలో రెండు పాఠశాలల ఉపాధ్యాయులతో పొలాల దగ్గరకు వెళ్లి విద్యార్థులను కాటన్ సీడ్ పత్తికి తీసుకొని పోకూడదని తల్లిదండ్రులకు సూచన చేశారు అదేవిధంగా విద్యార్థులు చదువుకుంటే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుంది అని అన్నారు అదే విదంగా పాఠశాలల్లో ఉండాల్సిన విద్యార్థులు ఇలా కాటన్ సీడ్ పత్తి కి విద్యార్థులను తీసుకొని పోతే వాళ్ళ భవిష్యత్తు నాశనం అవుతుంది అని తల్లిదండ్రులకు తెలియజేశారు పిల్లలు చదువుకుంటే తల్లిదండ్రులకు మంచి గుర్తింపు వస్తుంది అని ఈ సందర్భంగా విద్యార్థిని తల్లిదండ్రులకు తెలియజేశారు అనంతరం డ్రాప్ అవుట్ అయిన విద్యార్థులను తిరిగి పాఠశాలల్లో చేర్పించారు ఈ యొక్క కార్యక్రమంలో నందిన్నె జిహెచ్ఎంసి విజయ్ భాస్కర్, చైల్డ్ ప్రొటెక్షన్ ప్రతినిధులు పద్మ, సరాగిణి, పాఠశాల బృందం, అయేషా, సిఆర్పి శివరాజ్ కుమార్, రాధికలు పాల్గొన్నారు.!!

# సింగరేణి సంస్థ 2024-25 సంవత్సరానికి సాధించిన వాస్తవ లాభాలను ప్రకటించి 35 శాతం వెంటనే కార్మికులకు చెల్లించాలి. - టీబీజీకేస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి



గోదావరిఖని టౌన్, రిపోర్టర్(శుభోదయం న్యూస్): గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2024 -25 సంవత్సరానికి సింగరేణి సాధించిన వాస్తవ లాభాలను వెంటనే ప్రకటించి 35% లాభాల వాటా కార్మికులకు వెంటనే చెల్లించాలని, దసరా పండగ కేవలం 12 రోజులు ఉన్న ఇప్పటికి కూడా లాభాల వాటా ప్రకటించకుండా లాభాలను తగ్గించి చూపించే ప్రయత్నం జరుగుతుందని, వాస్తవ లాభాలు ప్రకటించి 35% వాటా తక్షణమే ప్రకటించాలని లేనియెడల టీబీజీకేఎస్ ప్రత్యక్ష పోరాటాలకు దిగుతామని తెలియజేశారు.2023 24 సంవత్సరానికి సంబంధించిన లాభాల్లో సంస్థ అభివృద్ధి పేరిట పక్కన పెట్టిన 2289 కోట్లను ఏ రకంగా వినియోగించారో కార్మికులకు అందరికీ తెలియ జేయాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 20 నెలల కాలంలో సంస్థకు 15 వేల కోట్ల బకాయిలు పేరుకపోయాయని వెంటనే వీటిని వసూలు చేయాలని డిమండ్ చేశారు. సింగరేణి సంస్థలో కొద్ది సంవత్సరాల లో అండర్ గ్రౌండ్ బావులు మూతపడతాయని వేలంలో పాల్గొనాలని కాంగ్రెస్ నాయకులు కార్మికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలియజేశారు సింగరేణి ప్రాంతాల్లో ఖర్చు చేయాల్సిన డిఎంఎఫ్టి నిధులు 143 కోట్లను 33 జిల్లాల్లోని ప్రభుత్వ పాఠశాలల వసతుల కల్పనకు కేటాయించడం ప్రభుత్వం సింగరేణి నిధులను ఏ రకంగా దుర్వినియోగం చేస్తుందో కార్మికులందరూ అర్థం చేసుకోవాలన్నారు.రేపు హైదరాబాదులోని సింగరేణి భవన్ లో టీ బి జి కే ఎస్ శ్రేణులందరూ కలిసి సిఎండి గారికి మెమోరాండం ఇవ్వనున్నామని తెలియజేశారు.ఈ ప్రెస్ మీట్ లో టీబీజీకేస్ ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామ్మూర్తి . సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమరయ్య అధికార ప్రతినిధి పర్లపల్లి రవి కేంద్ర నాయకులు జావిద్ పాష పానుగంటి సత్తయ్య పొగాకు రమేష్ బొడ్డు రమేష్ బ్రాంచ్ నాయకులు దూట శేషగిరి పల్లె సురేందర్, అప్సర్ పాషా, నూతి రాజకుమార్ మహిపతి ,కిరణ్ రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అయిల్ ఫామ్ సాగులో అంతర్ పంట వేయడం వలన ఎంతో మేలు..

**--మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**
**- అయిల్ ఫామ్ సాగు లో మరో ముందడుగు...**
**అయిల్ ఫామ్ సాగు కు అంతర పంట సాగు ప్రాధాన్యత...**
**- అంతర పంట సాగు తో అధిక లాభాలు..**
**- అయిల్ ఫామ్ సాగు కు మీరే బ్రాండ్ అంబాసిడర్లు...**
**- అనుభవం ఉన్న రైతు లు అయిల్ ఫామ్ సాగు పై అవగాహన కల్పించండి..**
**- కోకో, వక్క పంట సాగు ఎంతో మేలు చేస్తుంది..**
**- అయిల్ ఫామ్ తోటలో ఆంతర పంట కోకో సాగు కు ఎకరాకు 12వేలు రాయితి...**
**- అయిల్ ఫామ్ సాగు చేసిన రైతు లతో టెలికాన్ఫరెన్స్ మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ..**



సిద్దిపేట జిల్లా ప్రతినిధి శుభోదయం న్యూస్
అయిల్ ఫామ్ సాగు లో అంతర్ పంట వేయడం వలన ఎంతో మేలు జరుగుతుందని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు.. ఇటీవల అశ్వరావు పేట కు వెల్లి అయిల్ ఫామ్ సాగు లో అంతర్ పంట సాగు అయిన కోకో వక్క పంటలను సందర్శించిన రైతు లతో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు గారు టెలికాన్ఫరెన్స్ లో మాట్లాడారు.. అయిల్ ఫామ్ సాగు చేయడం ఎంతో మేలు జరిగిందని మీరు అయిల్ ఫామ్ సాగు చేసి నాల్గు సంవత్సరాలు గడిచిందని వాటి ఫలితాలు కండ్ల ముందు చూడటం ఎంతో సంతృప్తిని ఇచ్చిందని అన్నారు కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం ఇంపోర్ట్ డ్యూటీ ని 28% ఉంటే దాన్ని 18% కి తగ్గించింది దీని బీజేపీ ప్రభుత్వం పై పోరాటం చేస్తామన్నారు..మీకు అయిల్ ఫామ్ సాగు లో ఎంతో అనుభవం ఉందని మీరు ఎంతో మంది రైతులకు స్ఫూర్తి, ఆదర్శం మని చెప్పారు.. ఇంకా మరికొంత మంది రైతు లకు మీ కల్ల ముందు జరిగిన ప్రత్యక్ష లాభాన్ని ఇతర రైతు లకు అవగాహన కలిపించాలని సూచించారు.. అశ్వరావు పేటకు అయిల్ ఫామ్ లో అంతర పంట సాగు తో ఎలాంటి ప్రయోజనం ఉందని మీరు చూసి వచ్చారు.. అయిల్ ఫామ్ లో కోకో సాగుకు ఎకరానికి 12వేల రాయితి ఉందన్నారు అదనంగా 80 వేల నుండి లక్ష రూపాయల వరకు ఆదాయం వస్తుందన్నారు. దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.. కోకో పంట వేస్తే ఎంతో లాభదాయకంగా ఉంటుందన్నారు..అంతర్ పంట సాగు ని వేసుకువాలని సూచించారు.. ఇది అయిల్ ఫామ్ సాగు కు మరో ముందడుగని, అయిల్ ఫామ్ సాగుని మరింత ప్రోత్సహించాలని మిరే అయిల్ ఫామ్ బ్రాండ్ అంబాసిడర్లని చెప్పారు..రైతు లకు మేలు చేసే దిశగా అయిల్ ఫామ్ సాగు విస్తరణ పెంచే అడుగులు వేయాలని సూచించారు.. రైతు లకు మేలు జరిగే ఈ పంట కు రైతు లకు ఎల్లప్పుడూ నా సహాయ సహకారం ఉంటుందని చెప్పారు.

# పేకాట స్థావరం పై సిద్దిపేట టాస్క్ ఫోర్స్, పోలీసుల దాడి

సిద్దిపేట, జిల్లా ప్రతినిధి( శుభోదయం న్యూస్):
?20,153/- వేల రూపాయలు
07 మొబైల్ ఫోన్లు,
04 మోటర్ సైకిల్లు స్వాధీనం చేసుకున్నారు
సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మీదేవి పల్లి గ్రామ శివారు పాతూరి విజేందర్ వ్యవసాయ పొలం షెడ్డులో కొంతమంది వ్యక్తులు కలసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంపై తేదీ: 17-09-2025 రాత్రి 11 గంటల సమయమున సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, సిద్దిపేట రూరల్ పోలీసులు వెళ్లి రైడ్ చేసి ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న వారి వద్ద నుండి 20,153/- రూపాయలు, 07 మొబైల్ ఫోన్లు,04 మోటార్ సైకిళ్ళు స్వాధీనం చేసుకున్నారు.
సిద్దిపేట రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు..
పేకాట ఆడిన వారి వివరాలు
1 మ్యాకల ఎల్లారెడ్డి తండ్రి భూమిరెడ్డి, నివాసం లక్ష్మీదేవి పల్లి
2 దండు అశోక్ తండ్రి రాజయ్య, నివాసం లక్ష్మీదేవి పల్లి





3 శ్యాగ శ్రీకాంత్ తండ్రి కనకయ్య, నివాసం బంజేరుపల్లి,
4 సుతారి వెంకట్ తండ్రి ఆశయ్య, నివాసం బంజేరుపల్లి.
5 తుపాకుల అంజాగౌడ్ తండ్రి మల్లా గౌడ్, నివాసం బదనకల్,
6 కస్తూరి కార్తీక్ రెడ్డి తండ్రి వెంకట్ రెడ్డి, నివాసం బదనకల్
7 రాయం రాజు తండ్రి రాజయ్య, నివాసం బదనకల్
8 పాతూరి విజేందర్ రెడ్డి తండ్రి రాములు, నివాసం లక్ష్మీదేవి పల్లి (వ్యవసాయ షెడ్డు యజమాని)
ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు, మాట్లాడుతూ గ్రామాలలో, పట్టణాలలో ఫామ్ హౌస్ లలో, ఇళ్ళల్లో పేకాట, బహిరంగ ప్రదేశంలో జూదం మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

# సిపిఎం మండల రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

**-సిర్పంగి స్వామి సిపిఎం మండల కార్యదర్శి**

వలిగొండ, మండల రిపోర్టర్(శుభోదయం న్యూస్): సెప్టెంబర్ 23,24 తేదీల్లో వలిగొండ మండల కేంద్రంలో జరుగు సిపిఎం రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కోరుతూ గురువారం రోజున సిపిఎం ప్రచార బ్రోచర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ సిపిఎం మండల రాజకీయ శిక్షణ తరగతులను సెప్టెంబర్ 23,24 తేదీల్లో వలిగొండ మండల కేంద్రంలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్నామని ఈ శిక్షణా తరగతులకు రాష్ట్ర నాయకులు రానున్నారని తెలిపారు. ఈ శిక్షణ తరగతుల్లో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలతో పాటు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల ఎత్తుగడలపై చర్చించి భవిష్యత్ కర్తవ్యాలను రూపొందిస్తామని తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సంపన్నులకు కార్పొరేట్ పెట్టుబడిదారులకు రాయితీలను కల్పిస్తూ పేద మధ్యతరగతి అట్టడుగు వర్గాల ప్రజలపై విపరీతమైన భారాలు వేస్తున్నారని అన్నారు. దేశంలో ఉద్యోగాలను సృష్టించాల్సిన ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు,కార్పొరేట్ సంస్థలకు ధారాదత్తం చేస్తూ ఆ సంస్థలో పనిచేసే కార్మికులను రోడ్డుపాలు చేస్తూ నిరుద్యోగాన్ని సృష్టిస్తుందన్నారు, మరొకవైపు ప్రజల్లో ఐక్యత లేకుండా కుల,మత, ప్రాంతీయ విద్వేషాలను సృష్టిస్తూ తమ రాజకీయ ఎజెండాను దేశంలో అమలు చేసుకునేందుకు కుట్రలు చేస్తుందన్నారు,రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తుందని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో రాజకీయ జోక్యాన్ని పెంచి చేయడం వల్ల అనేక గ్రామాల్లో తమ పార్టీ కార్యకర్తలు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తుందన్నారు. ఈ రకంగా ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై చర్చించి భవిష్యత్తు పోరాట కర్తవ్యాలను రూపొందించేందుకు నిర్వహిస్తున్న ఈ శిక్షణా తరగతుల్లో సిపిఎం పార్టీ కార్యకర్తలు నాయకులు హాజరై జయప్రదం చేయాలని ఈ క్లాసుల విజయవంతం కోసం ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు వెంకటేశం, మండల కమిటీ సభ్యులు కొండే కిష్టయ్య, పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ, నాయకులు దొడ్డి బిక్షపతి, వేముల లక్ష్మయ్య, మంగ బాలయ్య, వేముల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# భాజపా ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం



వలిగొండ, మండల రిపోర్టర్(శుభోదయం న్యూస్): భారతీయ జనతా పార్టీ సేవా పక్షం కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని సంగెం, వర్కట్ పల్లి గ్రామానికి చెందిన శక్తి కేంద్రం పరిధిలో స్వచ్ఛభారత్ మండల కన్వీనర్ మంద నరసింహ,సేవా పక్షం మండల కన్వీనర్ కందుల తానేష ఆధ్వర్యంలో వర్కట్ పల్లి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి హాజరు కావడం జరిగింది. వారు మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు శుభ్రంగా ఉండాలని, అందుకు అనుగుణంగా ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వాసుపత్రిలో నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. అనంతరం ఆస్పత్రిలో ఉన్నటువంటి పేషెంట్లకు సేవాపక్షజే కార్యక్రమంలో భాగంగా పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని, బూత్ అధ్యక్షులు మండలోజు రాజేశ్వర చారి ప్రభుత్వ పాఠశాలలో పండ్లు పంపిణీ చేయడం జరిగింది. గ్రామపంచాయతీ,ఆస్పత్రి సిబ్బందికి శాలువాలతో సన్మానించారు. అదేవిధంగా గోకారం గ్రామంలో ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు ఏల చంద్రశేఖర్ విద్యార్థులకు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో బిజెపి వలిగొండ మాజీ అధ్యక్షులు నాగేల్లి సుధాకర్ గౌడ్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి లోడే లింగస్వామి గౌడ్, మండల ఉపాధ్యక్షుడు మందుల నాగరాజు, భారతీయ జనతా పార్టీ నాయకులు పోల్ నాగయ్య, నాగేల్లి సాగర్ గౌడ్, గంగాపురం భాస్కర్, గంగాపురం శ్రీనివాస్, పబ్బు రమేష్, ఏరువ కృష్ణ, సైదుల్ రెడ్డి, శశి కుమార్, నాగేల్లి సందీప్ గౌడ్, నారీ లింగస్వామి, మహేష్, చెరుక దానయ్య, గొలనుకొండ అశోక్ వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# వలిగొండ కస్తూర్బా గాంధీ పాఠశాలలో లీగల్ క్లినిక్ ఏర్పాటు

**-హాజరైన లీగల్సేల్ సభ్యులు బత్తుల గణేష్**

వలిగొండ, మండల రిపోర్టర్(శుభోదయం న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లోతుకుంట గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలనుసారం, స్పెషల్ ఆఫీసర్ టీ దుర్గ సమక్షంలో మండల న్యాయ సేవా అధికార సంస్థ రామన్నపేట అధ్వర్యంలో లీగల్ టీమ్ సభ్యులు బత్తుల గణేష్ పాఠశాలలో లీగల్ ఎయిడ్ క్లినిక్ ఏర్పాటు చేసి, విద్యార్థులకి అవగాహన కల్పించారు.



విద్యార్దులు దసరా సెలవుల సందర్బంగా ఇంటికి వెళ్ళిన క్రమంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్దులు చదువు తో పాటు చట్టాలపై అవగాహన ఉండాలని, బయట సమాజంలో బాలికల పట్ల ఎన్నో రకాల అగత్యాలు జరుగుతున్న తరుణంలో ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యత,అవగాహన ముఖ్యం అని అన్నారు. విద్య హక్కు చట్టం,పోక్సో చట్టం, మాదక ద్రవ్యాలు, చెడు వ్యసనాలు,బాల కార్మికుల చట్టాలు, బాల్య వివాహాలు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్దులు పాల్గొన్నారు.

# బీసీలను అణగదొక్కే యత్నం!!

**జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ !!**



గద్వాల్, జిల్లా ప్రతినిధి రమేష్(శుభోదయం న్యూస్): జోగులాంబ గద్వాల్ నియోజకవర్గంలో బీసీలను అణగదొక్కెందుకు గద్వాల ఎమ్మెల్యే అధికారులు ప్రయత్నిస్తున్నారని జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ ఆరోపించారు బుదవారం గద్వాల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవం వేడుకలు అధికారికంగా ఏర్పాటు చేసిన వేదికగా ఆహ్వానించి అవమాన పరచడం ఏమిటని అధికారులను అడుగుతున్న జిల్లా గ్రంథాలయ చైర్మన్, అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ లకు సమాధానం అధికారులు చెప్పాలని ప్రశ్నిస్తే అక్కడే ఉన్న ఎమ్మెల్యే మధ్యలో బిసి నేతలను నోటికి వచ్చినట్లు దూరుభాషా లో మట్లాడి అక్కడి నుంచి నేటివేయడం ఏమిటని ప్రశ్నించిన - కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ..బడుగు బలహీన వర్గాల బహుజన బిడ్డలను అన్ని రంగాలలో రాణించాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రజాపాలన ప్రభుత్వం అడుగులు వేస్తుంటే,జోగులాంబ గద్వాల జిల్లాలో మాత్రం భిన్నంగా స్థానిక ఎమ్మెల్యే కనుసన్నలో అధికారుల తీరు నడుస్తుందన్నారు బిసి,ఎస్సీ,ఎస్టీ మైనారిటీ ఓట్లతో గెలిచిన స్థానిక ఎమ్మెల్యే బహుజన బిసి ప్రజాప్రతినిధులను జిల్లా అధికారుల ఎదురుగానే కులం పేరుతో దూషించి మాట్లాడటం పట్ల క్షమాపణ చెప్పాలని ఎమ్మెల్యే కి జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ డిమాండ్ చేశారు

# పిచ్చాటూరులో రాష్ట్రీయ పోషణ మాసం స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం

పిచ్చాటూరు
పిచ్చాటూరు మండలం ఎనిమిదవ రాష్ట్రీయ పోషణ మాసం స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్ ప్రారంభం ప్రారంభోత్సవం కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు పిచ్చాటూరు మండలం %ూఎజ% పరిధిలోని వెంగళత్తూర్ సచివాలయంలోని అంగన్వాడీ కేంద్రంలో సిడిపిఓ వారి ఆదేశాల మేరకు బజావతి సుమతి సూపర్వైజర్స్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం నందు పిచ్చాటూరు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మునిచరిత మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు మరియు బాలింతలు పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలని తెలియజేశారు ఐసిడిఎస్ సూపర్వైజర్స్ బజావతి సుమతి మాట్లాడుతు గర్భిణీ స్త్రీలు మరియు బాలింతల ఆకుకూరలు కూరగాయలు సీజనల్ ఫండ్లు తినాలని అంగన్వాడి కేంద్రం ద్వారా ఇచ్చే పోషకాహారం బాల సంజీవిని కిట్టు రాగి పిండి బెల్లం అటుకులు సిక్కిలు ఖర్జూర పాలు గుడ్లతో పాటు సమతుల్యమైన ఆహారం తీసుకుంటే తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉండడానికి రక్తహీనత నివారించడానికి తద్వారా ఆరోగ్యకరమైన సమాజం నిర్మాణానికి దోహదపడుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమమునకు మెడికల్ ఆఫీసర్స్ సిహెచ్ శివయ్య, డాక్టర్ ధనంజయలు, ఎం యస్ కె నిత్య, ఎ ఎన్ ఎం ,ఆశ వర్కర్స్, అంగన్వాడి వర్కర్స్ జ్యోతి, మునిరత్న, రూతు మేరీ,సంగీత, కవిత,ప్రభ గర్భిణీలు పాల్గొనడం జరిగింది.

# సంగారెడ్డి జిల్లా మేదరి మహేంద్ర సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ వెదురు దినోత్సవ వేడుకలు

సంగారెడ్డి(శుభోదయం న్యూస్): సంగారెడ్డి జిల్లా కేంద్రం లో ఘనంగా జరిగిన ప్రపంచ వెదురు దినోత్సవం ఆకట్టుకున్న వెదురు ఉత్పత్తుల ప్రదర్శన పాల్గొన్న మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ బి. విజయ బి సి సంఘం నేతలు. సంగారెడ్డి జిల్లా కేంద్రం లో మేదరి మహేంద్ర సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ వెదురు దినోత్సవం సందర్భంగా వెదురు ఉత్పత్తుల ప్రదర్శన ఆకట్టుకుంది. ఇట్టి కార్యక్రమం లో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ వెదురు మీద ఆధారపడి జీవిస్తున్న మేదరి కుల వృత్తి దారులకు ప్రభుత్వాలు మరిన్ని సంక్షేమ పథకాలు పెట్టి వెదురు వృత్తి ని ప్రోత్సహించలని అన్నారు. మాజీ మున్సిపల్ ఛైర్మన్ బొంగుల విజయ లక్ష్మి రవి మాట్లాడుతూ మెదరులు ఐక్యంగా ఉండి సంఘం సమస్యలు పరిష్కారం కొరకు కృషి చేయాలని అన్నారు ఇట్టి కార్యక్రమం లో బి సి సంక్షేమ సంఘం.అధ్యక్షులు చిద్రుప్పా ప్రభుగౌడ్, బహుజన నాయకులు మల్లయ్య, రజక సంఘాల సమితి అధ్యక్షులు నామాల నాగేష్, బి సి సంక్షేమ సంఘం నాయకులు మల్లికార్జున్ పాటిల్, ఫోరమ్




ప్రధాన కార్యదర్శి మహేష్ కుమార్. లు పాల్గొన్నారు. అనంతరం మేదరి మహేంద్ర సంఘం జిల్లా కమిటీ అధ్యక్షులు అంబాదాస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం లో మేదరి మహేంద్ర సంఘం డిమాండ్ లతో కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో మేదరి మహేంద్ర సంఘం కోసం ఆర్డినేటర్ కుమార్ మహేంద్ర, మేదరి మహేంద్ర సంఘం జిల్లా అధ్యక్షులు నందికంటి నరసింహులు,ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు తోకల శ్రీశైలం,, వర్కింగ్ ప్రెసిడెంట్ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి శ్రీధర్ మహేంద్ర, కోశాధికారి



రాజు, ప్రచార కార్యదర్శి లక్ష్మి నారాయణ మహేంద్ర, పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు, యువత అధ్యక్షులు శేఖర్, శ్రీనివాస్ నాయకులు ప్రమోద్, అనిల్, రాంచందర్ , ముత్తైకోట రాములు, ప్రవీణ్ ,శ్రీశైలం,శంకర్, లక్ష్మణ్ హన్మాండ్ల బాలరాజ్, పులి మల్లయ్య , గోపి, శ్రీనివాస్, బిక్షపతి,ఈశ్వర్,మల్లేష్ ప్రకాష్, యాదగిరి, నర్సింలు, ఓం ప్రకాష్,మహిళా నాయకులు సరిత, విజయ,మంగమ్మ,శ్రీలత, సంతోషి,లక్ష్మి, రజని, మమత, దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు



## పార్టీ నుంచి సస్పెండైన నాయకుడికి మార్కెట్ కమిటీ చైర్మన్ సౌజన్య రమేష్ హెచ్చరిక

జుక్కల్ ఆర్ సి ప్రతినిధి సయ్యద్ అతిక్(శుభోదయం న్యూస్): కామారెడ్డి జిల్లా 2023, 24 సంవత్సరంలో నీవు ఏమి చేశావు ఏ పార్టీలో ఉన్నావో కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ కు అన్ని రకాలుగా తెలుసని, వేరే పార్టీలో పని చేస్తూ కాంగ్రెస్ పార్టీ జుక్కల్ నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా చలామణి అవుతున్న సౌదాగర్ అరవిందుకు మద్నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సౌజన్య రమేష్ హెచ్చరికలు జారీ చేశారు. గురువారం ఏఎంసీ కార్యాలయ ఆవరణంలో విలేకరుల సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ .. పార్టీ నుండి సస్పెండ్ అయిన వాడివి ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా చెప్పుకుంటూ నియోజకవర్గం ప్రజలకు మోసం చేస్తే ఊరుకునేది లేదని తేల్చి చెప్పారు.నిన్ను తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సస్పెండ్ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని అన్నారు. ఇకనుంచి అయినా జాగ్రత్తగా ఉండాలని, లేదంటే కాంగ్రెస్ పార్టీ ఊరుకోదని తెలిపారు. ఇకనుంచి జాగ్రత్తగా ఉండాలని ఈ సందర్భంగా ఆమె హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధరాస్ సాయిలు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు హనుమాన్లు స్వామి, మద్నూర్ మండల మాజీ ఎంపీపీ ప్రజ్ఞ కుమార్, కాంగ్రెస్ నాయకులు విలాస్ గైక్వాడ్ ,ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ప్రిన్సిపాల్ ను టార్గెట్ చేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులు,సిబ్బంది

### మైనార్టీ పాఠశాలను సందర్శించిన మున్సిపల్ కమిషనర్...

జుక్కల్ ఆర్ సి ప్రతినిధి సయ్యద్ అతిక్(శుభోదయం న్యూస్): కామారెడ్డి జిల్లా బిచ్కుంద తెలంగాణ మైనార్టీ కళాశాల పాఠశాల లో సమన్వయ లోపంతో విద్యార్థులకు శాపంగా మారుతుందని విద్యార్థులు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఇక్కడ విధులు నిర్వహించేవారు పలువురు కాంట్రాక్ట్ అధ్యాపకుల సిబ్బంది ఏళ్లుగా పాతుకపోవడంతో స్థానిక నాయకులను మస్క చేసుకుని ఇక్కడి ప్రిన్సిపాల్ ను టార్గెట్ చేస్తూ కళాశాల పాఠశాలలో విద్యార్థులకు సరైన విద్యా బోధన అందకుండా చేస్తున్నారని దీనిపై పూర్తిస్థాయిలో ఉన్నత అధికారులు విచారణ చేస్తే అసలు వాస్తవాలు పూర్తిగా బహిర్గతం అవుతాయని పలువురు పేర్కొంటున్నారు.ప్రిన్సిపల్ విద్యార్థుల విద్యాభ్యాసం కోసం ఎనలేని కృషి చేస్తున్నారని కాగా అధ్యాపకులు సిబ్బంది గత ఎన్నో ఏళ్లుగా పాతుకపోవడంతో ఇక్కడ విద్యార్థులకు విద్యా బోధన సక్రమంగా అందకుండా వారి మధ్య సమన్వయం లోపించి పాఠశాల కళాశాలలో ప్రిన్సిపాల్ ను టార్గెట్ చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. విద్యార్థులను తీర్చి దిద్దాలనే ఎంతో మంచి ఉద్దేశంతో ప్రభుత్వం మైనార్టీ గురుకుల పాఠశాల ఏర్పాటు చేయగా ఆశించిన స్థాయిలో ఇక్కడ విధులు నిర్వహించే అధ్యాపకులు సిబ్బందికి సమన్వయ లోపంతో పూర్తిగా నీరు గారి పోతుందని బూడిదలో వేసిన పన్నీరుల మారుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఇటీవల ఇన్చార్జి ప్రిన్సిపల్ గా బాధ్యతలు తీసుకున్న బండారీ సునీత క్రమశిక్షణకు మారుపేరుగా నిలవడంతో కిందిస్థాయి కాంట్రాక్టు అధ్యాపకులు సిబ్బందికి ఏమి పాలు పోవడం లేదని దీంతో ప్రిన్సిపల్ ఇబ్బందుల గురి చేయాలని చూస్తున్నారని తెలుస్తుంది.ప్రతి విషయంపై నిఘా పెట్టడంతో మైనార్టీ పాఠశాల కళాశాలలో జరిగే ప్రతి విషయంపై ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకొని విద్యార్థులకు విద్యతో పాటు మంచి ఆహారం అందించేందుకు ప్రిన్సిపల్ ప్రయత్నిస్తుడటంతో పలువురికి ఏం పాలు పోగా ఇబ్బందుల గురి చేస్తున్నారని తెలుస్తుంది గతంలో పనిచేసిన వారు మొక్కుబడిగా చేయడంతో ప్రస్తుతం ఇన్చార్జి ప్రిన్సిపల్ గా బాధ్యతలు తీసుకున్న సునీత సరైన రీతిలో విధులు నిర్వహించాలని సూచించడంతో ఇటీవల వచ్చిన ప్రిన్సిపల్ మాకే దబాయిస్తారా అని స్థానిక నాయకులను మచ్చిక చేసుకుని ఒత్తిడి తెచ్చేందుకు ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలుస్తుంది. అంతా కాంట్రాక్టు ఉద్యోగులు కావాలనే కలిసి ఉన్నత స్థాయి అధికారులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

**కళాశాల పాఠశాలను సందర్శించిన మున్సిపల్ కమిషనర్...**

బిచ్కుంద పురపాలక కార్యాలయ కమిషనర్





ఖయ్యూం గురువారం మైనారిటీ పాఠశాల కళాశాలను సందర్శించారు. మైనార్టీ కళాశాల పాఠశాలలో ఏం జరుగుతుందో పూర్తి నివేదికను తయారుచేసుకొని ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తానని ఆయన వివరించారు. దీంతో అధ్యాపకులు విద్యార్థులకు కమిషనర్ కౌన్సిలింగ్ నిర్వహించి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా వ్యవహరించాలని సూచించారు

## రామాయంపేటలో వరద బాధిత కుటుంబాలకు డ్రై రేషన్ కిట్లు పంపిణీ



రామాయంపేట(శుభోదయం న్యూస్): మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలోని ఎర్రం విఠల్ ఫంక్షన్ హాల్ లో గురువారం నాడు విశ్వప్రగామి ట్రస్ట్ ఏరియా మేనేజర్ మోజెస్ మరియు ట్రస్టు తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ రవి ఆధ్వర్యంలో రామాయంపేటలో ఇటీవల గత వారం రోజులుగా భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో వరదల ఉధృతికి తీవ్రంగా నష్టపోయిన 200 వరద బాధిత కుటుంబాలకు డ్రై రేషన్ నిత్యవసర సరుకుల కిట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల వరదల ఉధృతికి తీవ్రంగా నష్టపోయిన బాధిత కుటుంబాలకు ఈ కష్ట సమయంలో వారికి సహాయపడటానికి నిత్యవసర సరుకులు అందించడం జరిగిందన్నారు.డ్రై రేషన్ కిట్లలో బియ్యం,పప్పులు మరియు ఇతర ప్రధాన వస్తువులతో సహా చెడిపోని ఆహార పదార్థాలు జాగ్రత్తగా ఎంపిక చేయబడినవి ఉన్నాయన్నారు.ఈ కిట్లు బాధిత కుటుంబాల ప్రాథమిక అవసరాలను తీర్చడంలో చాలా సహాయపడతాయన్నారు.ఈ క్లిష్ట కాలంలో వారికి ఉపశమనం ఓదార్పునిస్తాయన్నారు.విశ్వప్రగామి ట్రస్ట్ వరదల వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్న బాధిత కుటుంబాలకు మద్దతుగా ఉండడానికి అవిశ్రాంతంగా కృషి చేస్తోందన్నారు.రేషన్ కిట్లు పొందిన బాధితులు విశ్వప్రగామి ట్రస్ట్ వారికి దయ మరియు దాతృత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.సంస్థ ప్రయత్నాలు సమాజానికి ఆశ మరియు భరోసాను తెచ్చిపెట్టి అవసరమైన వారికి మద్దతుగా ఉండడానికి వారి నిబద్ధత నిజంగా ప్రశంసనీయమన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు ప్రదీప్,సుధీర్,రాజాచంద్ర మరియు స్థానికులు నెల్సన్ తదితరులు పాల్గొన్నారు.

## బోరు మోటర్ చూడడానికి వెళ్లి నీటిలో మునిగి జిపి కూలీ మృతి

రామాయంపేట(శుభోదయం న్యూస్): మెదక్ జిల్లా రామాయంపేట మండలం లక్ష్మాపూర్ గ్రామంలో తన భర్త అగు అనుముల నర్సింలు వయస్సు (38) వృత్తి గ్రామపంచాయతీ లేబర్ కూలీ పని గత 20 సంవత్సరాల నుండి పనిచేయుచున్నాడు.రోజు మాదిరిగానే గురువారం నాడు ఉదయం అందజా 6 గంటలకు గ్రామపంచాయతీ లేబర్ వర్క్ పని గురించి వెళ్ళినాడు.తరువాత సమయం అందజా 7 గంటలకు నా భర్త ఫోన్ నుండి గ్రామమునకు వచ్చిన బోరు మోటారు నడవనందున దాని అది గ్రామ శివారులోని ఊరు కుంటకు అనుకోని ఉందని,దాని దగ్గర నుంచి చెరువులో నీరు ఉన్నదని తదుపరి అట్టి నీటిలో నుండే మోటారు చూడడానికి వెళ్లగా ప్రమాదవశాత్తు లోతుని నీటిలో చూడక మునిగిపోగా నీటిలో ఉపిరాడక పోవడం వలన చనిపోగా తదుపరి శవాన్ని రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రి మార్చురి గదికి తరలించినామని మృతుని భార్య అనుముల నవనీత దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రామాయంపేట ఎస్సై బాలరాజ్ తెలిపారు.



## మున్సిపాలిటీలో బతుకమ్మ పండగ సంబరాలకు సన్నాహాలు



రామాయంపేట(శుభోదయం న్యూస్): మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని వెంకన్నగారి చెరువు వద్ద బతుకమ్మ పండుగ వేడుకలకు సంబంధించి సన్నాహాలు జోరుగా కొనసాగుతున్నాయి.చెరువు కట్టపైకి వచ్చే మహిళలు సౌకర్యంగా పూల బతుకమ్మలు నిమజ్జనం చేయగలిగేలా ప్రత్యేకంగా మెట్లు తయారు చేయడంపై మున్సిపల్ సిబ్బంది నిమగ్నమయ్యారు.ప్రతి సంవత్సరం లాగానే ఈసారి కూడా భారీ సంఖ్యలో మహిళలు చెరువుకు వచ్చే అవకాశముందని అధికారులు అంచనా వేస్తున్నారు.అందుకే భద్రతా చర్యలతో పాటు సౌకర్యాల కల్పనకు ముందస్తుగానే పనులు ప్రారంభించారు.విద్యుత్ దీపాలు త్రాగునీటి సదుపాయం చెరువు పరిసరాల్లో శుభ్రతపై కూడా ప్రత్యేక దృష్టి మున్సిపల్ అధికారులు సారిస్తున్నారు.పట్టణ ప్రజలందరూ పండుగను ఆనందంగా సురక్షితంగా జరుపుకునేలా మున్సిపాలిటీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తోందన్నారు.పట్టణంలో బతుకమ్మ వేడుకలు మరింత వైభవంగా భక్తి శ్రద్ధలతో జరగాలని మున్సిపల్ అధికారులు సిబ్బంది ఆకాంక్షిస్తున్నారు.

# స్వస్థ నారీ - శక్తివంతమైన కుటుంబం అభియాన్.

కుప్పం,సెప్టెంబర్ 18 ( కుప్పం రూరల్ మండలం ఎన్. కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో కొత్తండ్లు గ్రామంలో గురువారం స్వస్థ నారి శక్తివంతమైన కుటుంబం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆరోగ్యావంతమైన మహిళ- శక్తివంతమైన కుటుంబం అనే నినాదం తోమహిళలకు అవగాహన కల్పించారు. వైద్య పరీక్షలు మరియు ఆరోగ్య సేవలు,ఈఎన్?టి, కంటి, రక్తపోటు, రక్తంలో చక్కెర, దంత పరీక్ష,క్యాన్సర్ (నోటి, స్తన, గర్భాశయ గల) పరీక్షలు,రోగ నిరోధక టీకాలు,గర్భిణీ స్త్రీల కోసం యాంటినేటల్ చెకప్,రక్తహీనత (అనీమియా) పరీక్ష,టెలిమెడిసిన్ సౌకర్యాలు,క్షయవ్యాధి పరీక్ష, సికిల్ సెల్ అనీమియా,ప్రత్యేక వైద్య సలహాలు ఇవ్వడం జరిగింది,ప్రధానమంత్రి మాతృ వందన యోజన కింద ప్రసూతి ప్రయోజనాల పంపిణీ పై అవాహన కల్పించారు.ఆరోగ్యకరమైన జీవనశైలి మరియు వెల్‌నెస్ అంశాలు,ఆరోగ్య సేవలకు సులభంగా చేరుకోవడం,తల్లి, శిశు రక్షణ కార్డు,ప్రధాన్ మంత్రి మాతృ వందన యోజన నమోదు,ఆయుష్మాన్ వయ వందన కార్డు,సికిల్ సెల్ కార్డు,పోషణ ట్రాకర్‌లో లబ్ధిదారుల నమోదు మొదలగు వాటి గురించి తెలియజయడం జరిగినది. ఈ కార్యక్రమం లో నోడల్ అధికారి డాక్టర్ సుభాష్ రాజా, వైద్య ధికారిణి డాక్టర్ సుధారాణి, ముత్తు కుమార్ ,వైద్య ఆరోగ్య సిబ్బంది సర్పంచ్ కుమారస్వామి, గ్రామపెద్దలు, బిడ్డ తల్లులు, మహిళలు, కిషోర బాలికలు, వృద్దులు పాల్గొన్నారు.



## స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించిన బిజెపి ఓబీసీ నాయకులు

రామాయంపేట(శుభోదయం న్యూస్): మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఓబిసి పిలుపు మేరకు ఓబీసీ ఆధ్వర్యంలో రామాయంపేట మున్సిపాలిటీ పరిదిలోని ఎంపీడీఓ కాంప్లెక్స్ ఆవరణలో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాల వద్ద స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఓబీసీ పట్టణ అధ్యక్షులు నాగరాజు.ఓబీసీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ చింతల శేఖర్ మాజీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్,జనరల్ సెక్రటరీ చిన్నమైన శ్రీనివాస్,ఓబీసీ జిల్లా అద్యక్షుడు గడ్డం కాశినాథ్,పట్టణ అధ్యక్షులు అవినాష్ రెడ్డి,సీనియర్ నాయకులు శంకర్ గౌడ్,వెలుముల సిద్ధరాములు దయానంద రెడ్డి బీజేవైఎం నాయకులు ప్రశాంత్ గౌడ్,బాసం అనిల్,సందీప్,భరత్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# రామగుండం నియోజకవర్గం అభివృద్ధి చేయడంమే నా లక్ష్యం

### - ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్

### -25 లక్షలతో హైమస్ట్ లైట్స్ ప్రారంభించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

### -రామగుండము నియోజకవర్గం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో

రామగుండం మండలం రిపోర్టర్(శుభోదయం న్యూస్): టి.యు.ఎఫ్.డి.సి. నిధుల 5ఇన్ క్లాయిన్. రమేష్ నగర్ చౌరస్తా, తిలక్ నగర్ చౌరస్తా , జవహర్లాల్ నెహ్రూ స్టేడియం ఏరియాలో 25 లక్షల టి యు ఎఫ్ ఐ డి సి నిధులతో ద్వారా వివిధ జంక్షన్లలో హైమాస్ట్ లైట్స్ ఏర్పాటు కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించిన రామగుండము శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ ప్రజల అవసరాలే నా కర్తవ్య దిశ. ప్రతి ప్రాంతం వెలుగులు నిండేలా, ప్రజల భద్రత కోసం ఆధునిక సదుపాయాలను సమకూర్చేందుకు నేను నిరంతరం కృషి చేస్తాను. రామగుండము లో అభివృద్ధి ఆగదు, అభివృద్ధి కొనసాగుతూనే ఉంటుంది. నగర ప్రజలకు రాత్రివేళల్లో ఎటువంటి ఇబ్బందులు రాకుండా, భద్రతా పరంగా సౌకర్యాలు కల్పించేందుకు ఈ హైమాస్ట్ లైట్స్ ఏర్పాటు చేస్తున్నాం అని పేర్కొన్నారు. అలాగే గతంలో ఎన్నో ఏళ్ళు విస్మరించబడిన ప్రాంతాలు, వీధులు నేడు వెలుగులు నిండుతున్నాయన్నది కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజల నమ్మకానికి నిదర్శనం అని తెలిపారు. కేవలం మాటలు కాదు, పనులతోనే అభివృద్ధి సాధ్యమని, ఆ పనులు రామగుండము ప్రజలకు ప్రత్యక్షంగా కనబడుతున్నాయని ఎమ్మెల్యే వివరించారు. ప్రతి కుటుంబానికి, ప్రతి వాడకు అభివృద్ధి చేరాలని కృషి చేస్తున్నామని, రామగుండము నియోజకవర్గం తెలంగాణ రాష్ట్రంలోనే కాదు, దేశంలోనూ



ఆదర్శవంతమైన అభివృద్ధి మోడల్గా నిలబడేలా కృషి చేస్తున్నామని రాజ్ ఠాకూర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో రామగుండము మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గణనీయ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. ప్రజలు ఎమ్మెల్యే గారిని ఘనంగా స్వాగతించి అభినందించారు.



## సేవా పక్షోత్సవం భాగంలో రెండవ రోజు అన్నదానం కార్యక్రమంలో నిషీధ రాజు.

నగరి సెప్టెంబర్ 18(

నగరి నియోజవర్గం నగరి మండలం లో భారతీయ జనతా పార్టీ ప్రియతమ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా బిజెపి మహిళా మోర్చా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షురాలు యం.నిషీధ రాజు ఆధ్వర్యంలో నగరి బస్టాండ్ అన్నదానం 200 మందికి చేశారు.ఈ సందర్భం గా యం.నిషీధ రాజు మాట్లాడుతూ సేవా పక్షోత్సవం కార్యక్రమం ద్వారా సెప్టెంబర్ 17 వ తేది భారత ప్రాధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ పుట్టిన రోజు నుండి అక్టోబర్ 2 వతేది గాంధీజీ జయంతి వరకు జరిగే సేవా పక్షోత్సవాలో భాగంగా అన్నదానం,స్వచ్ఛ సేవా కార్యక్రమంలలో ప్రతి నాయకుడు,కార్యకర్తలు పాల్గొన్నాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సౌందర్ పాండి, పొన్నప్ప,రాము,మనీవనాన్, రాజ దొరై,ధనుష్ కోటి,మహిళ మోర్చా నాయకులు కాంచన, మీరా,చంద్రకళ,బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దళిత రణభేరి జయప్రదం చేయాలి



చౌడేపల్లి సెప్టెంబర్ 18 గ

ఈనెల 24వ తేదీ విజయవాడలో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న దళిత రణభేరి సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ వసంతపల్లి సురేష్ పిలుపునిచ్చారు గురువారం చౌడేపల్లి బస్టాండ్ నందు దళిత రణభేరి పోస్టర్లను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 24 వ తేదీ విజయవాడ లో ధర్నా చౌక్ వద్ద నిర్వహిస్తూ దళిత రణభేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. కేంద్రంలో రాష్ట్రంలో ఏ పార్టీ వచ్చిన దళితుల వారి హక్కులను కాల రాస్తున్నారని, రాజ్యాధికారం ద్వారానే హక్కులు సాధించుకోవచ్చునని అంబేద్కర్ ఆనాడే తెలిపారని అందుకోసం అందరూ సహకారంతో కృషి చేద్దామన్నారు .ఈ కార్యక్రమం లో బి ఎస్ పి నాయకులు అధ్యక్షులు ఎలకపల్లి శ్రీరాములు బహుజన సేవ సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు గుండ్లూరు కృష్ణమూర్తి పాల్గొన్నారు.



## రైతులకు యూరియా పంపిణీ

రామకుప్పం సెప్టెంబర్ 18

మండలంలోని బల్ల గ్రామంలో గురువారం రైతులకు యూరియా పంపిణీ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నేతలు చేపట్టారు ఈ సందర్భంగా రాష్ట్ర గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ మునుస్వామి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేసినట్లు చెప్పారు రానివ్వకుండా ముందు సుజాతగా పంపిణీ చేయనున్నట్లు చెప్పారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నాగభూషణ్ దేశం నేత చంద్రప్ప స్థానిక నేతలు తదితరులు పాల్గొన్నారు

## రైతాంగ సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి.

### - గుడిపల్లి పిఎసిఎస్‌లో రైతులకు యూరియా పంపిణీ.



కుప్పం,సెప్టెంబర్ 18 రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రైతాంగం సంక్షేమానికి కృషి చేస్తూ ఉందని గుడిపల్లి పి.ఏ.సి.ఎస్. చైర్మన్ రమేష్ అన్నారు. గురువారం మండల కేంద్రమైన గుడిపల్లిలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం కార్యాలయంలో రైతులకు యూరియా పంపిణీ చేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులకు అవసరమైన యూరిగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గుడిపల్లి మండల మాజీ జిల్లా పరిషత్ సభ్యులు బేటప్ప నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు సుబ్బు, మంజు, సురేష్, రైతులు పాల్గొన్నారు.

## రామకుప్పం టీడిపి అధ్యక్షులుగా ఎన్ వెంకటరమణ

రామకుప్పం సెప్టెంబరు 18



రాము కుప్పం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా కంప సముద్రం గ్రామానికి చెందిన వెంకటరమణను ఆ పార్టీ అధిష్టానం నియమించినట్లు వెల్లడించారు వెంకటరమణ తెలుగుదేశం పార్టీలో ఉంటూ ఆ పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసినట్లు పేర్కొన్నారు పార్టీకి విధేయుడుగా ఉంటూ మనెంద్రం సెగ్మెంట్ యూనిట్ ఇన్చార్జిగా కొనసాగి పార్టీకి సత్ఫలితాలు అందించడంతో సఫలీకృతులయ్యారు అదేవిధంగా కుప్పం నియోజకవర్గ బీసీ ప్రధాన కార్యదర్శిగా కొనసాగారు యువ సైకిల్ యాత్రలో తనదైన శైలిలో సైకిల్ యాత్ర విజయవంతానికి కృషి చేయడంతో ఆయన సిద్ధస్తులయ్యారు దీంతో రామ్ కుప్పం మండలం బిసి వర్గానికి అధ్యక్ష పదవి కేటాయించాలని అధిష్టానం నిర్ణయించింది దీంతో వెంకటరమణాను పార్టీ అధ్యక్షులుగా నిర్ణయించడం పట్ల పలువురు వర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో మరింత బాధ్యత పెరిగిందని పార్టీ అభివృద్ధి కోసం కార్యకర్తలకు అండగా ఉండి మరింత సేవ చేసే భాగ్యం కల్పించాలని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు

## రైతులందరికీ సరిపడా యూరియా పంపిణీ

### - జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ

చౌడేపల్లి సెప్టెంబర్ 18

జిల్లాలోని రైతులందరికీ సరిపడా యూరియా పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ అన్నారు గురువారం స్థానిక సచివాలయం సమీపంలోని రైతు సేవా కేంద్రంలో ఆయన యూరియా పంపిణీ చేపట్టారు మండలంలోని 12 రైతు సేవా కేంద్రాల్లో 1470 యూరియా బస్తాలను పంపిణీ చేసినట్లు వివరించారు చౌడేపల్లి, చారాల రైతు సేవా కేంద్రాలను తనిఖీ చేశారు ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ మాట్లాడుతూ జిల్లాలో ఏడు నియోజకవర్గాలలో 125 క్లస్టర్ల లోని 329 రైతు సేవ కేంద్రాలలో 20400 బస్తాలను పంపిణీ చేయడం



అయినదని తెలిపారు. ఈనెల 8న 328 రైతు సేవ కేంద్రాలలో45000 బస్తాలను పంపిణీ చేయడం జరిగింది అని తెలిపారు.గతంలో 45 వేల హెక్టార్లు పంటకు దాదాపు 14 వేల మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేయడమైనది ప్రస్తుతము దాదాపు 22 వేల హెక్టార్లకు ఇప్పటికే 13 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేసామన్నారు ప్రస్తుతము జిల్లాకు సరిపడినంత యూరియా అందుబాటులో ఉన్నదని తెలిపారు నాలుగవ తరం ఎరువులైన నానో యూరియా 500 మిల్లీలీటర్లు ఒక యూరియా బస్తాకు సమానమని దీని ధర రూ. 225లు మాత్రమే అని తెలిపి ఎరువుల దుకాణాల్లో రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉన్నదని దీనిని వాడడం వలన భూమి నీటి కాలుష్యం నివారించడంతోపాటు నత్రజని మొక్కలు సమర్థవంతంగా ఉపయోగించుకుంటాయని తెలిపారు రైతులు కొత్తతరం ఎరువులకు అలవాటు పడాలని సూచించారు ఈ కార్యక్రమంలో పుంగనూరు సహాయ వ్యవసాయ సంచాలకులు శివకుమార్ వ్యవసాయ అధికారి మోహన్ కుమార్ ఏఈఓ శివ శంకర్ సచివాలయ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

## చలో మేడికల్ కాలేజ్ కార్య క్రమాన్ని విజయవంతం చేయండి -: కళ్యాణ్ భరత్

చౌడేపల్లి సెప్టెంబర్ 18




చలో మెడికల్ కళాశాలలు కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని వైసిపి రాష్ట్ర విద్యార్థి విభాగ సంయుక్త కార్యదర్శి కళ్యాణ్ భరత్ అన్నారు గురువారం స్థానికంగా ఆయన మాట్లాడుతూమాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు మాజీ మంత్రి పుంగనూరు శాసన సభ్యుడు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి ఆదేశాల మేరకు అదేవిధంగా విద్యార్థి విభాగ రాష్ట్ర అధ్యక్షులు పానుగంటి చైతన్య యువజన విభాగ రాష్ట్ర అధ్యక్షులు జక్కంపూడి రాజా సూచనతో చలో మెడికల్ కాలేజీ కార్యక్రమం ఉమ్మడి చిత్తూరు జిల్లా మదనపల్లి లో నిర్వహించబడునన్నారు కావున విద్యార్థి, యువజన విభాగ నాయకులు అందరూ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు

## బల్ల గ్రామంలో క్యాన్సర్ పై అవగాహన సదస్సు



రామకుప్పం సెప్టెంబర్ 18

మండలంలోని విజాలాపురం పీహెచ్సీ పరిధిలోనున్న బల్ల గ్రామంలో గురువారం క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వైద్యాధికారి పూజిత పేర్కొన్నారు స్వస్తిక్ నారి శక్తి పరివార్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి 110 మంది రోగులు హాజరుకాగా వారికి ఉచిత వైద్య పరీక్షలు చికిత్సలతో పాటు మందులను పంపిణీ చేసినట్లు తెలిపారు అదే విధంగా రక్త పరీక్షలు నిర్వహించి ఆరోగ్య పట్ల తీసుకోవాల్సినటువంటి చర్ల గురించి వివరించినట్లు చెప్పారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ మునుస్వామి మాజీ సర్పంచులు ఆర్కే రామ్మూర్తి జయశంకర్ మాజీ ఎంపీటీసీ నాగభూషణ్ వైస్ ఎంపీపీ వెంకటరమణ గౌడు హెచ్ ఏ బాలయ్య వైద్య సిబ్బంది ఆశ వర్కర్లు ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు

## దివ్యాంగ విద్యార్థులకు వైద్య నిర్ధారణ శిబిరంకు 23 మంది బైరెడ్డిపల్లి విద్యార్థులు హాజరు.

బైరెడ్డిపల్లి సెప్టెంబర్18

అలెంకో మరియు సమగ్ర శిక్ష వారి ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయిలో సహిత విద్యా విభాగం, దివ్యాంగ విద్యార్థులకు వైద్య నిర్ధారణ శిబిరం పలమనేరు ఉర్దూ హైస్కూల్ నందు గురువారం నిర్వహించడం జరిగింది,ఈ శిభిరంకు బైరెడ్డిపల్లి మండలం నుండి 23మంది దివ్యాంగ విద్యార్థులు,23 మంది తల్లిదండ్రులు హాజరవడం జరిగింది, విరిలో అర్హత ఉన్న వారికి టి.ఎల్.ఎం. కిట్ 14 మందికి,రొల్టర్ఒకరికి, వీల్ చైర్ ఇద్దరికి,వినికిడి యంత్రాలు 6 మందికి, కేటాయింపు జరిగినట్లు జిల్లా ఎస్.ఎస్.ఎ. ఏ.పి.సి మద్ది పట్ల వెంకటరమణ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ఐ.ఈ.సమన్వయకర్త మధు ,బైరెడ్డి పల్లి మండలం నుండి ఐ.ఈ.ఆర్.%ఋఎం% ఉపాధ్యాయులు యుగంధర్, నిర్మల, సుభాషిణి,సి.ఆర్.పి. వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

